జైత్ర
మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్

PRGI NO TGTEL/26/A2948

జ్యోతి శ్వేత
JYYOTHI SHWETHA
దినపత్రిక

హైదరాబాద్, విజయవాడ ‖సంపుటి:1 ‖ సంచిక: 99‖ గురువారం ‖ 3-9-2026 ‖ పేజీలు: 8 ‖ వెల 3/-

03 సెప్టెంబర్ 2026 - గురువారం శ్రీ పరాభవ నామ సంవత్సరం దక్షిణాయనం - వర్ష ఋతువు శ్రావణ మాసం - కృష్ణపక్షం సూర్యోదయం - ఉ. 6:06 సూర్యాస్తమయం - సా. 6:24 తిథి సప్తమి రా. 2:24o వరకు తరువాత అష్టమి సంస్కృత వారం బృహస్పతి వాసరః నక్షత్రం కృతిక రా. 12:27o వరకు తరువాత రోహిణి యోగం వృఘతా సా. 6:27 వరకు కరణం విష్టి మ. 3:25 వరకు బవ రా. 2:24o వరకు వర్జ్యం మ. 1:06 నుండి మ. 2:37 వరకు దుర్ముహూర్తం ఉ. 10:12 నుండి ఉ. 11:01 వరకు మ. 3:07 నుండి మ. 3:57 వరకు రాహుకాలం మ. 1:47 నుండి మ. 3:20 వరకు యమగండం ఉ. 6:06 నుండి ఉ. 7:38 వరకు గుళికాకాలం ఉ. 9:10 నుండి ఉ. 10:43 వరకు బ్రహ్మముహూర్తం తె. 4:30 నుండి తె. 5:18 వరకు అమృత ఘడియలు రా. 10:12 నుండి రా. 11:43 వరకు అభిజిత్ ముహూర్తం ఉ. 11:50 నుండి మ. 12:40 వరకు గమనిక: "o" అనగా మరుసటి రోజున



## ఉత్తరాంధ్ర దశాబ్దాల కల సాకారం

**పోలవరం ఎడమ కాలువ ద్వారా ఉత్తరాంధ్ర నేలను తాకిన గోదావరి జలాలు**

**పాయకరావుపేట వేదికగా చారిత్రక ఘట్టానికి శ్రీకారం**

**జలహారతి ఇచ్చి సాష్టాంగ ప్రమాణం చేసిన సీఎం చంద్రబాబు**

ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల సాకారమైంది. పోలవరం ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువ ద్వారా గోదావరి జలాలు తొలిసారిగా ఉత్తరాంధ్ర నేలను తాకిన చారిత్రక ఘట్టానికి అనకాపల్లి జిల్లా పాయకరావుపేట వేదికైంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గోదావరి జలాలకు జలహారతి ఇచ్చి పవిత్ర జలాలను శిరస్సుపై చల్లుకున్నారు.

పాయకరావుపేట, సెప్టెం బర్ 2: అనంతరం నేలపై సా ష్టాంగ ప్రమాణం ఆచ రించి, ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరిన సందర్భంగా తన కృతజ్ఞతను చాటుకు న్నారు. కాలువలోకి గోదావరి నీరు ప్రవహిస్తున్న దృశ్యాన్ని చూసిన చంద్రబాబు తన మెడలోని పచ్చ కండువాను తీసి గాల్లో గిరగిరా తిప్పుతూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిని చూసి అక్కడికి తరలివచ్చిన మంత్రులు, ప్రజాప్రతినిధులు, రైతులు సైతం తమ కండువాలను గాల్లో ఊపుతూ హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. పాయకరావుపేట వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తొలుత శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు రెగ్యులేటర్ బటన్‌ను నొక్కి ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకంలోకి గోదావరి నీటిని విడుదల తరువాయి 2 వ పేజీలో...

## వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

**దివంగత నేతకు సీఎం రేవంత్ రెడ్డి నివాళి**

**ఢిల్లీలో వైఎస్సార్ చిత్రపటానికి పుష్పాంజలి**

**అభివృద్ధి, సంక్షేమానికి ప్రతీకగా కొనియాడిన సీఎం**



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి సేవలను తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్మరిం చుకున్నారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఢిల్లీలోని ముఖ్యమంత్రి అధికారిక నివాసంలో ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. అభివృద్ధి, సంక్షే మ కార్యక్రమాల ద్వారా ప్రజల జీవితాల్లో విశేష మార్పులు తీసుకొచ్చిన నాయకుడిగా వైఎస్సార్ చరిత్రలో తరువాయి 2 వ పేజీలో..





## హెలీ టూరిజం, సీ-ప్లేన్ సేవల అభివృద్ధిపై చర్చ

**కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో భేటీ**

**ఆదిలాబాద్ విమానాశ్రయంలో కార్గో, ఎంఆర్వో సదుపాయాల ఏర్పాటుకు విజ్ఞప్తి**

**విమానాశ్రయాల నిర్మాణ పనులు వేగవంతం చేయండి: సీఎం రేవంత్ రెడ్డి**



తెలంగాణలో ఆదిలాబాద్, మామునూరు (వరంగల్) విమానాశ్రయాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడును కోరారు. ఢిల్లీలోని రాజీవ్ గాంధీ భవన్‌లో జరిగిన సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన పలు విమానయాన, పర్యాటక అభివృద్ధి అంశాలపై చర్చించారు.

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2: మామునూరు విమానాశ్రయానికి అవసరమైన భూసేకరణను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పూర్తి చేసి అందించిందని సీఎం వివరించారు. సమావేశంలో ఆదిలాబాద్ విమానాశ్రయ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్య మంత్రి విజ్ఞప్తి చేశారు. అక్కడ కార్గో తరువాయి 2 వ పేజీలో..



## నరసరావుపేటలో మంత్రి లోకేష్‌కు ఘన స్వాగతం

**డప్పులు, డీజేలు, నినాదాలతో హోరెత్తిన టీడీపీ--జనసేన శ్రేణులు**

**పసుపు సైనికుల సందడితో మార్మోగిన నరసరావుపేట**

ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌కు నరసరావుపేటలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. పట్టణంలోని ఎస్ఆర్‌కే సెంటర్ వద్ద భారీ సంఖ్యలో తరలివచ్చిన పార్టీ శ్రేణులు డప్పులు, డీజేలు, నినాదాలతో ప్రాంతాన్ని హోరెత్తించారు. మంత్రి రాక సందర్భంగా కార్యకర్తలు పూలవర్షం కురిపిస్తూ ఘనంగా ఆహ్వానించారు.

నరసరావుపేట, సెప్టెంబర్ 2 : పసుపు జెండాలతో పట్టణం మొత్తం సందడిగా మారింది. ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ స్వాగత కార్యక్రమంలో టీడీపీ, జనసేన కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నారా లోకేష్‌కు పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తమ అభిమానాన్ని చాటు కున్నారు. నాయకుల రాకతో ఎస్ఆర్‌కే సెంటర్ పరిసర ప్రాంతాలు తరువాయి 2 వ పేజీలో...

## మల్లికార్జున ఖర్గేపై 'శుద్ధీకరణ'

**చర్యను ఖండించిన భట్టి**

**సెప్టెంబర్ 8న రాష్ట్రపతిని కలవాలని నిర్ణయం**



కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే పర్యటన అనంతరం చోటుచేసుకున్నట్లు నివేదించబడిన 'శుద్ధీకరణ' చర్యను తెలంగా ణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తీవ్రంగా ఖండించారు.

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2: న్యూఢిల్లీలో ఎస్సీ, ఎ స్టీ పార్లమెంట్ సభ్యులతో కలిసి సమావే శమైన ఆయన, ఈ ఘటనపై విస్తృతంగా చర్చించి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా స్వామ్య విలువలకు విరుద్ధంగా ఉన్న ఇలాం టి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థించ బోమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, ఒక ప్రజాప్రతి ని ధిని అవమానించేలా వ్యవహరించడం అత్యంత దురదృష్టక రమని పేర్కొన్నారు. ఇది కేవలం మల్లికార్జున - 2 వ పేజీలో...



## వాతావరణ విపత్తుకు నష్టపరిహారం చెల్లించాలి

**భారత్, చైనా, అమెరికాకు నేపాల్ విజ్ఞప్తి!**

నేపాల్‌ను ఆకస్మిక వరదలు, జలప్రళయం తీవ్రంగా దెబ్బతీసిన నేపథ్యంలో ఆ దేశ ప్రభుత్వం అంతర్జాతీయ వేదికలపై కీలక డిమాండ్‌ను తెరపైకి తీసుకొచ్చింది. వాతావరణ మార్పులకు అధికంగా కారణమవుతున్న దేశాల నుంచి నష్టప రిహారం పొందాలని నేపాల్ విదేశాంగ మంత్రి శిశిర్ ఖనాల్ కోరారు.

డెస్క్, సెప్టెంబర్ 2:భారత్, చైనా, అమెరికా వంటి భారీ స్థాయిలో గ్రీన్‌హౌస్ వాయువుల ఉ ద్గారాలు విడుదల చేస్తున్న దేశాలు వాతావరణ మా ర్పుల కారణంగా నష్టపోతున్న దేశాలకు న్యాయం చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నట్లు సమాచారం. విపత్తు కారణంగా నేపాల్‌లో భారీ ప్రాణ, ఆస్తి నష్టం సంభవించి న వేళ ఈ డిమాండ్ అంతర్జాతీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. భోటేకోషి నది లో సంభవించిన ఆకస్మిక వరదల కారణంగా నేపాల్‌లో తీవ్ర విధ్వంసం చోటుచేసుకు న్నట్లు ఆ దేశ ప్రభుత్వం వెల్లడించింది. ఈ విపత్తు లో ఇప్పటికే 1,100 మందికి

# నేటి రాశి ఫలాలు

మేషం: వృత్తి, ఉద్యోగాలలో పురోగతి సాధిస్తారు. నూతన విషయాలు తెలుసుకుంటారు. సంఘంలో పరిచయాలు పెరుగుతాయి. అన్ని రంగాల వారికి ప్రోత్సాహకర వాతావరణం ఉంటుంది. జీవిత భాగస్వామితో దైవదర్శనం చేసుకుంటారు. ఆకస్మిక ధన, వస్తులాభాలు పొందుతారు. చిన్ననాటి మిత్రులతో విందు వినోదాది కార్యక్రమాల్లో పాల్గొంటారు.

వృషభం: ఆర్థిక వ్యవహారాలు ఆశాజనకంగా ఉంటాయి. నూతన పరిచయాలు పెరుగుతాయి. సంఘంలో గౌరవ మర్యాదలకు లోటుండదు. వ్యాపారాలు విస్తరిస్తాయి. ఉద్యోగాలలో అనుకూల మార్పులు చోటు చేసుకుంటాయి. చేపట్టిన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. దైవదర్శనాలు చేసుకుంటారు. దూరపు బంధువుల నుండి శుభవార్తలు అందుతాయి.

మిధునం: ఉద్యోగ యత్నాలు నిరుత్సాహపరుస్తాయి. ఆకస్మిక ప్రయాణ సూచనలు ఉన్నవి. వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి. అన్ని రంగాల వారికి ఒడిదుడుకులు తప్పవు. ఋణ ఒత్తిడి అధికమవుతుంది. ఇంటాబయట ఒత్తిడులు పెరుగుతాయి. ఆర్థిక పరిస్థితి కొంత నిరుత్సాహపరుస్తుంది. ఆరోగ్య విషయంలో అశ్రద్ధ చేయటం మంచిది కాదు.

కర్కాటకం: నూతన ఋణయత్నాలు అనుకూలించవు. వృథా ప్రయాణాలు చేయవలసి వస్తుంది. ఆర్థిక ఇబ్బందులు చికాకు పరుస్తాయి. అనారోగ్య సమస్యలు బాధిస్తాయి. బంధువులతో స్వల్ప విభేదాలు తప్పవు. కొన్ని వ్యవహారాలలో అంచనాలు అందుకోవడంలో విఫలమవుతారు. వ్యాపార, ఉద్యోగాలు నత్తనడకన సాగుతాయి.

సింహం: ఉద్యోగాలలో మరింత ఉత్సాహకర వాతావరణం ఉ ంటుంది. నూతన వ్యక్తుల పరిచయం ఆనందం కలిగిస్తుంది. కీలక సమయంలో సోదరుల నుండి సహాయం అందుతుంది. వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. నిరుద్యోగులకు చాలా కాలంగా వేచి చూస్తున్న అవకాశాలు లభిస్తాయి. శుభవార్తలు అందుతాయి. ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది.

కన్య: వ్యాపారాలు కొంత నిదానంగా సాగుతాయి. ఇంటా బయట బాధ్యతలు పెరుగుతాయి. అనుకోని ప్రయాణాలు చేయవలసి వస్తుంది. వృత్తి ఉద్యోగాలు సామాన్యంగా ఉ ంటాయి. నిరుద్యోగ ప్రయత్నాలు నిరుత్సాహపరుస్తాయి. దైవ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. ఆర్థికంగా కొంత చికాకులు తప్పవు. కుటుంబ వ్యవహారాలలో ఆలోచనలు స్థిరంగా ఉండవు.

తుల: ఉద్యోగాలలో అనుకూల వాతావరణం ఉంటుంది. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. చిన్ననాటి మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. వ్యాపారాలు ఆశించిన రీతిలో రాణిస్తాయి. అన్ని రంగాల వారికి నూతన ప్రోత్సాహకాలు అందుతాయి. కుటుంబ సభ్యులతో పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. నిరుద్యోగులకు ఉన్నత అవకాశాలు లభిస్తాయి.

వృశ్చికం: వ్యాపారాలు, ఉద్యోగాలు కొంత నిరాశ కలిగిస్తాయి. బంధువర్గం వారితో విభేదాలు తప్పవు. వృథా ఖర్చులు పెరుగుతాయి. గృహ నిర్మాణ ఆలోచనలు కలసిరావు. సంతానం విద్యా విషయాలపై దృష్టి సారించడం మంచిది. చేపట్టిన పనులలో శ్రమ పడ్డా ఫలితం కనిపించదు. సోదరులతో ఆస్తి వివాదాలలో నూతన ఒప్పందాలు చేసుకుంటారు.

ధనస్సు: గృహమున శుభకార్యాలు నిర్వహిస్తారు. నిరుద్యోగులకు నూతన ఉద్యోగావకాశాలు లభిస్తాయి. ఆర్థిక పరిస్థితి గతం కంటే మెరుగవుతుంది. వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. వృత్తి ఉద్యోగాలలో అధికారులు అనుగ్రహం కలుగుతుంది. సంఘంలో గౌరవ మర్యాదలు పెరుగుతాయి. మిత్రుల నుండి విలువైన సమాచారం అందుతుంది.

మకరం: ఇంటా బయట పరిస్థితులు అనుకూలిస్తాయి. మిత్రులతో సఖ్యతగా వ్యవహరిస్తారు. ఉద్యోగస్తులకు నూతన ప్రోత్సాహకాలు అందుతాయి. ఆకస్మిక ధనలాభ సూచనలు ఉన్నవి. వృత్తి వ్యాపారాలలో నూతన పెట్టుబడులు అందుతాయి. ఉద్యోగులకు పదోన్నతులు పెరుగుతాయి. దైవ సేవా కార్యక్రమాలకు ధనసహాయం అందిస్తారు.

కుంభం: నిరుద్యోగుల యత్నాలు కొంత నిరాశ కలిగిస్తాయి. చేపట్టిన పనులలో వ్యయ ప్రయాసలు అధికమవుతాయి. ఆర్థిక పరిస్థితి కొంత నిరాశ కలిగిస్తుంది. వ్యాపార, ఉద్యోగాలు మందగిస్తాయి. ధన పరంగా ఇతరులకు మాట ఇవ్వటం మంచిది కాదు. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. స్వల్ప అనారోగ్య సమస్యలు బాధిస్తాయి. ముఖ్యమైన పనులు వాయిదా వెయ్యటం మంచిది.

మీనం: వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళ పరిస్థితులు ఉంటాయి. మిత్రులతో అకారణ వివాదాలు కలుగుతాయి. ఆధ్యాత్మిక విషయాలపై దృష్టి సారిస్తారు. చేపట్టిన పనుల్లో ప్రతిబంధకాలు తప్పవు. ఉద్యోగస్తులు ఒక వ్యవహారంలో అధికారుల నుండి సమస్యలు ఎదుర్కొంటారు. చిన్నపాటి అనారోగ్య సమస్యలు బాధిస్తాయి. ప్రయాణాలు చివరి నిమిషంలో వాయిదా పడతాయి.





# హెలీ టూరిజం, సీ-ప్లేన్ సేవల అభివృద్ధిపై చర్చ

మొదటి పేజీ తరువాయి

టెర్మినల్, ప్రయాణికుల టెర్మినల్‌తో పాటు మెయింటెనెన్స్, రిపేర్స్ అండ్ ఓవర్‌హాలింగ్ (ఎంఆర్వో) సదుపాయాలు ఏర్పాటు చేయాలని కోరారు. విమానాశ్రయం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందితే ఉత్తర తెలంగాణ ప్రాంతానికి ఆర్థిక, వాణిజ్య అవకాశాలు మరింత పెరుగుతాయని పేర్కొన్నారు.

ఆదిలాబాద్ విమానాశ్రయంలో రన్‌వే ఖరారు అంశంపై రక్షణ శాఖ, పౌర విమానయాన శాఖల సంయుక్త సమావేశాన్ని ఏర్పాటు చేయాలని సీఎం కోరారు. ఈ సందర్భంగా స్పందించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, వరంగల్ మామునూరు విమానాశ్రయానికి సంబంధించి టెండర్లను రెండు వారాల్లో పిలుస్తామని తెలిపారు.

డిసెంబర్ నాటికి టెండర్ల ఖరారు ప్రక్రియ పూర్తి చేసి అదే నెలలో పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. తెలంగాణలో హెలీ టూరిజం అభివృద్ధికి కేంద్రం సహకరించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. హెలికాప్టర్ ఆధారిత పర్యాటక సేవల ద్వారా రాష్ట్రంలోని చారిత్రక, పర్యాటక ప్రాంతాలకు మరింత ప్రాచుర్యం లభిస్తుందని పేర్కొన్నారు. హెలీ టూరిజం అభివృద్ధి ద్వారా పర్యాటక రంగంలో కొత్త అవకాశాలు ఏర్పడతాయని అభిప్రాయపడ్డారు.

హైదరాబాద్‌లోని హుస్సేన్ సాగర్‌లో సీ-ప్లేన్ ల్యాండింగ్‌కు సంబంధించిన అంశంపైనా సమావేశంలో చర్చ జరిగింది. దీనిపై సమగ్ర నివేదికను రెండు వారాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తామని పౌర విమానయాన శాఖ అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ ప్రాజెక్టు అమలైతే రాష్ట్ర పర్యాటక రంగానికి కొత్త ఊపు లభించే అవకాశం ఉందని అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో ఎంపీలు ఎం. అనిల్ కుమార్ యాదవ్, సురేశ్ షెట్కార్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రొటోకాల్) హర్కర వేణుగోపాలరావు, తెలంగాణ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో విమానయాన మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ముందుకు సాగాలని సమావేశంలో నిర్ణయించినట్లు సమాచారం.

# వాతావరణ విపత్తుకు నష్టపరిహారం చెల్లించాలి

మొదటి పేజీ తరువాయి

పైగా ప్రాణాలు కోల్పోగా, వేలాది మంది గల్లంతైనట్లు నేపాల్ పేర్కొంది. భారీ వరదల ధాటికి అనేక ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు దెబ్బతిన డంతో ప్రజల సాధారణ జీవనం స్తంభించిన పరిస్థితి నెలకొంది. రహదారులు, వంతెనలు, నివాస ప్రాంతాలు, ఇతర ప్రజా మౌలిక వసతులు తీవ్రంగా దెబ్బతిన్న నేపథ్యంలో సహాయక చర్యలతో పాటు భారీ స్థాయిలో పునర్నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఏర్పడిం ది. ఈ విపత్తుకు వాతావరణ మార్పుల ప్రభావమే ప్రధాన కారణమని నేపాల్ విదేశాం గ మంత్రి శిశిర్ ఖనాల్ పేర్కొన్నట్లు సమాచా రం. ఉష్ణోగ్రతలు పెరగడం, హిమనీనదాలపై తీవ్ర ప్రభావం పడటం వంటి పరిణామాల నేపథ్యంలో ఆకస్మిక వరదలు, జలప్రళయాలు మరింత తీవ్రమవుతున్నాయని నేపాల్ వాది స్తోంది. వాతావరణ మార్పులకు తమ దేశం పెద్దగా కారణం కాకపోయినా, పారిశ్రామికం గా అభివృద్ధి చెందిన దేశాల నుంచి వెలువడుతు న్న అధిక ఉద్గారాల ప్రభావాన్ని మాత్రం నేపాల్ వంటి దేశాలు తీవ్రంగా ఎదుర్కొంటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్కువ ఉద్గారాలు చేసే దేశాలు అధిక నష్టాలను చవిచూడాల్సి వస్తున్న పరిస్థితిని అంతర్జాతీయ సమాజం గుర్తించాలని కోరారు. తమకు కావాల్సింది కేవలం మానవతా సాయం కాదని, వాతావరణ మార్పుల వల్ల జరిగిన నష్టానికి న్యాయం, నష్టపరిహారం కావాలని నేపాల్



స్పష్టం చేస్తోంది. అందించే సహాయాన్ని భిక్షగా చూడకూడదని, వాతావరణ సంక్షోభం కారణంగా జరిగిన నష్టానికి బాధ్యత వహించే దేశాల నుంచి రావాల్సిన నైతిక, చట్టపరమైన బాధ్యతగా పరిగణించాలని శిశిర్ ఖనాల్ పేర్కొన్నట్లు సమాచారం. ఈ దిశగా నేపాల్ తన దౌత్య విధానాన్ని కూడా మార్చుకుం టున్నట్లు వెల్లడించారు. ఇప్పటివరకు అంతర్జాతీయ సమాజం నుంచి సాయం కోరే ధోరణికి బదులుగా, వాతావరణ నష్టానికి పరిహారం, న్యాయం పొందే అంశాన్ని ప్రధానంగా ముందుకు తీసుకెళ్లాలని నేపాల్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ అంశాన్ని ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలోని వాతావరణ మార్పుల వల్ల కలిగే నష్టాలు, నష్టం పరిహారానికి సంబంధించిన నిధి దృష్టికి తీసుకెళ్లాలని నేపాల్ భావిస్తోంది. రానున్న ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో కూడా ఈ అంశాన్ని బలంగా ప్రస్తావించేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. విపత్తు కారణంగా దెబ్బతిన్న మౌలిక సదుపాయాలను పునరుద్ధరించడంతో పాటు బాధిత కుటుంబాలకు సహాయం అందించడం, దీర్ఘకాలిక పునరావాస చర్యలు చేపట్టడం కోసం భారీగా నిధులు అవసరమవుతున్నాయి. ప్రాథమిక అంచనాల ప్రకారం పునర్నిర్మాణం, మౌలిక సదుపాయాల పునరుద్ధరణకు 4 నుంచి 5 బిలియన్ అమెరికా డాలర్లు అవసరమవుతాయని అంచనా వేస్తున్నారు. నేపాల్ తాజా డిమాండ్ నేపథ్యంలో వాతావరణ నష్టపరిహారం అంశం మరోసారి అంతర్జాతీయ చర్చకు వచ్చే అవకాశం ఉంది. వాతావరణ మార్పులకు తక్కువగా కారణమయ్యే అభివృద్ధి చెందుతున్న, పర్వత దేశాలు విపత్తులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా చర్చ కొనసాగుతోంది.

# మల్లికార్జున ఖర్గేపై 'శుద్ధీకరణ' చర్యను ఖండించిన భట్టి

మొదటి పేజీ తరువాయి

ఖర్గే వ్యక్తిగత గౌరవాన్ని దెబ్బతీయడమే కాకుండా, ఎస్సీ, ఎస్టీ సమాజాల ఆత్మగౌరవాన్ని కూడా అవమానించే చర్యగా భావిస్తున్నా మని తెలిపారు. ఇలాంటి ఘటనలు సమాజంలో విభజనలను ప్రోత్సహించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగం కల్పించిన సమా నత్వం, గౌరవం, అంటరానితనం ని ర్మూలన వంటి ప్రాథమిక విలువలకు ఈ చర్య



పూర్తిగా విరుద్ధమని భట్టి పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమాన హక్కుల కోసం రాజ్యాంగం నిర్దేశించిన సూత్రాలను ప్రతి ఒక్కరూ గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. బాధ్యులను గుర్తించి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర, సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. ఈ అంశంపై భవిష్యత్ కార్యాచరణను ఖరారు చేయడానికి సెప్టెంబర్ 7న ఇందిరా భవన్‌లో ఎస్సీ, ఎస్టీ ఎంపీల ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.

# నరసరావుపేటలో మంత్రి లోకేష్‌కు ఘన స్వాగతం

మొదటి పేజీ తరువాయి

జనసందోహంగా మారాయి. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీలు లావు శ్రీకృష్ణ దేవరాయలు, భాష్యం రామకృష్ణ మంత్రి లోకేష్‌కు స్వాగతం పలికారు. అలాగే నరసరావుపేట పార్లమెంటు అధ్యక్షుడు జాన్ సైదా, ఎమ్మెల్యేలు జీవి ఆంజనేయులు, యరపతినేని శ్రీనివాసరావు, బ్రహ్మారెడ్డి, భాష్యం ప్రవీణ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. పార్టీ కార్యకర్తల ఉత్సాహం నాయకులను ఆకట్టుకుంది. దర్శి ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి, గుంటూరు మేయర్ కోవెలమూడి నాని, టీడీపీ సీనియర్ నాయకులు నల్లపాటి రామచంద్ర ప్రసాద్, మన్నవ మోహన కృష్ణ, గోనుగుంట్ల కోటేశ్వరరావు, కనుమూరి బాజి చౌదరి, కనపర్తి శ్రీనివాసరావు, మానుకొండ శివప్రసాద్ తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నాయకులు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మంత్రి లోకేష్ రాక సందర్భంగా పట్టణంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. భారీ సంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులతో కార్యక్రమం విజయవంతంగా సాగింది. ఎక్కడ చూసినా పార్టీ జెండాలు, ఫ్లెక్సీలు, స్వాగత బ్యానర్లు కనిపించాయి. నరసరావుపేటలో మంత్రి నారా లోకేష్‌కు లభించిన స్వాగతం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని నాయకులు కార్యకర్తలకు సూచించారు. పార్టీ విజయాల కోసం అందరూ సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం నాయకులు, కార్యకర్తలు మంత్రి లోకేష్‌తో కలిసి ఫోటోలు దిగుతూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# ఉత్తరాంధ్ర దశాబ్దాల కల సాకారం

మొదటి పేజీ తరువాయి

చేశారు. రెగ్యులేటర్ ద్వారా నీరు కాలువలోకి ప్రవేశించిన వెంటనే చంద్రబాబు గోదావరి జలాలకు జలహారతి ఇచ్చారు. అనంతరం ముఖ్యమంత్రి, మరికొందరు రైతులు కూడా రెగ్యులేటర్‌ను ఆన్ చేసి నీటి ప్రవాహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడి వాతావరణం పండుగను తలపించింది. గోదావరి జలాలు ఉత్తరాంధ్ర నేలను తాకిన దృశ్యాన్ని చూసిన రైతులు, ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. తమ ప్రాంతానికి సాగునీరు, తాగు నీటి సమస్యలకు పరిష్కారం లభించే దిశగా కీలక అడుగు పడిందని భావిస్తూ ఈ చారిత్రక ఘట్టాన్ని ఘనంగా జరుపుకున్నారు. చంద్రబాబు ఓపెన్ టాప్ జీపులో ప్రజలకు అభివాదం చేస్తూ పోలవరం ఎడమ ప్రధాన కాలువ వద్దకు చేరుకున్నారు. ముఖ్యమంత్రికి స్వాగతం పలికేందుకు వివిధ ప్రాంతాల నుంచి కళాకారులు తరలివచ్చి సంప్రదాయ కళారూపాలను ప్రదర్శించారు. తప్పెటగుళ్లు, కోలాటం తదితర ప్రదర్శనలతో కళాకారులు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు వంగలపూడి అనిత, అచ్చెన్నాయుడు, నారాయణ, కొలుసు పార్థసారథి, కొల్లు రవీంద్రతో పాటు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ఎంపీ సీఎం రమేశ్ తదితరులు హాజరయ్యారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని గోదావరి జలాల రాకను స్వాగతించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిలో ఇది కీలక మైలురాయిగా నిలుస్తుందని ఈ సందర్భంగా నేతలు పేర్కొన్నారు. పోలవరం నుంచి ఉత్తరాంధ్రకు గోదావరి జలాలను తరలించడం వెనుక భారీ ఇంజనీరింగ్ ప్రక్రియ ఉంది. తూర్పు కనుమలను తొలిచి, ఏలేరు, పంపా, తాండవ, వరాహ, శారద వంటి నదులను దాటుకుంటూ పోలవరం ఎడమ ప్రధాన కాలువను నిర్మించారు. భౌగోళికంగా అనేక సవాళ్లు ఉన్న ప్రాంతాలను అధిగమిస్తూ కాలువ నిర్మాణాన్ని పూర్తి చేసి, దానిని ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకంతో అనుసంధానం చేయడం ద్వారా గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు తీసుకురావడం సాధ్యమైంది. దీంతో ఇన్నాళ్లుగా నీటి కోసం ఎదురుచూస్తున్న ఉత్తరాంధ్ర ప్రాంతాల్లో కొత్త ఆశలు చిగురించాయి.

శ్వేత

# సంపాదకీయం

**గురువారం 3-9-2026**

## ఉగ్రవాదంపై పాక్‌కు మరోమారు హెచ్చరిక!

సింధుజలాలపై గొంతు చించుకున్న పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఉగ్రవాదంపై ఒక్కమాటా మాట్లాడ లేదు. రాజకీయాలకు నదీజలాలను వాడుకోవడాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ. సింధూజలాలు ఆపడం వల్ల పాక్‌లో రైతులు,ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఏకరువు పెట్టారు. ఆపరేషన్ సిందూర్ తరవాత భారత్ సిందూ జలాలను పాక్‌కు నిలిపివేయడంపై కిర్గిజిస్థాన్ రాజధాని బిష్కెక్‌లో జరుగుతున్న షాంఘై సహకార సంస్థ సదస్సులో ప్రస్తావించారు. అయితే తమదేశం ఉగ్రవాదనికి మద్దతు ఇవ్వదని ఒక్కమాటా చెప్పలేదు. అయితే ఇదే సందర్భంలో మోడీ పాక్‌పై ఎదురుదాడి చేశారు. ప్రధాని మోడీ ఉగ్రవాదంపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదాన్ని ప్రభుత్వ విధానంగా ఉపయోగించే దేశాలు, ఉగ్రవాదులకు ఆశ్రయం, మద్దతు ఇచ్చే దేశాలకు అంతర్జాతీయ సమాజం గట్టి సందేశం ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదం ఎప్పటికీ వ్యూహాత్మక ఆస్తి కాదు అని మోడీ స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలు పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ సమక్షంలోనే చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఓ రకంగా షెహబాజ్‌కు ఇది ఓ హెచ్చరికల లాంటిది. ఎస్‌సీవో దేశాధినేతలను ఉద్దేశించి మోడీ మాట్లాడుతూ.. ఉగ్రవాదాన్ని తమ విధానాలను అమలు చేసేందుకు సాధనంగా ఉపయోగించే దేశాలను ఉపేక్షించకూడదన్నారు.

ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించడం, వారికి మద్దతు ఇవ్వడం వంటి చర్యలకు పాల్పడే దేశాలకు అంతర్జాతీయ సమాజం నుంచి గట్టి హెచ్చరిక వెళ్లాలని అన్నారు. ఉగ్రవాదంపై ద్వంద్వ ప్రమాణాలకు చోటు లేదనే విషయాన్ని మనమంతా ఒకే గొంతుతో చెప్పాలి. ఉగ్రవాదాన్ని ప్రభుత్వ విధానంగా ఉపయోగించే దేశాలు, ఉగ్రవాదులకు ఆశ్రయం, మద్దతు ఇచ్చే దేశాలకు ఉగ్రవాదం వ్యూహాత్మక ఆస్తి కాదనే బలమైన సందేశం ఇవ్వాలని మోడీ పేర్కొన్నారు. అంతర్జాతీయ వేదికపై మోడీ భారత్ గళాన్ని గట్టిగా వినిపించారు. ఇది ఓ రకంగా చెప్పాలంటే హెహబాజ్‌కు సూటిగా తగిలివుంటుంది. ఉగ్రవాదానికి సంబంధించిన మొత్తం వ్యవస్థను సమూలంగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని ప్రధాని మోడీ అన్నారు. ఉగ్రవాదానికి నిధులు సమకూర్చడం, ఉగ్రవాదుల నియామకం, తీవ్రవాద భావజాలం వైపు మళ్లించడం, వారికి సురక్షిత స్థావరాలు కల్పించడం వంటి అన్ని అంశాలపై దేశాలు కలిసి పనిచేయాలని సూచించారు. 2025లో జరిగిన ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో మోడీ తాజా వ్యాఖ్యలకు మరింత ప్రాధాన్యం ఏర్పడింది. పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం భారత్.. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని సైనిక చర్య చేపట్టిన విషయం తెలిసిందే.

ఈ నేపథ్యంలో ఉగ్రవాదంపై భారత్ వైఖరిని మోడీ మరోసారి స్పష్టం చేశారు. మౌలిక వసతుల అభివృద్ధి ప్రాజెక్టుల్లో దేశాల మధ్య సహకారం అవసరమని మోడీ అన్నారు. అయితే ఇలాంటి ప్రాజెక్టులు ఇతర దేశాల సార్వభౌమ భూభాగాన్ని గౌరవించేలా ఉండాలని స్పష్టం చేశారు. బిష్కెక్‌లో జరిగిన ఈ సమావేశానికి మోడీ, షెహబాజ్ షరీఫ్‌తో పాటు చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్, బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకషెంకో, కజకిస్థాన్ అధ్యక్షుడు కాసిమ్–జోమార్ట్ టోకయేవ్, ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడు షవ్కత్ మిర్జియోయెవ్, తజికిస్థాన్ అధ్యక్షుడు ఎమోమాలి రహ్మాన్ తదితరులు హాజరయ్యారు.పరస్పర విశ్వాసం, స్నేహం, పొరుగు దేశాలతో సత్సంబంధాలను బలోపేతం చేయడంతో పాటు వివిధ రంగాల్లో పరస్పర ప్రయోజనకరమైన సహకారాన్ని ప్రోత్సహించడం ప్రధాన లక్ష్యాలు. 2001లో చైనా, రష్యా, కజకిస్థాన్, కిర్గిజిస్థాన్, తజికిస్థాన్, ఉజ్బెకిస్థాన్ దేశాలతో ఈ సంస్థ ఏర్పడింది. 2017లో భారత్, పాకిస్థాన్ పూర్తిస్థాయి సభ్యదేశాలుగా చేరాయి. 2023లో ఇరాన్, 2024లో బెలారస్ సభ్యదేశాలుగా చేరాయి. ఈ సదస్సు ద్వారా భారత్ ఎప్పటికప్పుడు ఉగ్రవాదంపై హెచ్చరిస్తూనే ఉంది. ఉగ్రవాదం ప్రపంచాన్ని తుడిచిపెట్టే మహమ్మారి అని కూడా హెచ్చరించారు. పాక్ ఇలాంటి నీతలకు లొంగి వైఖరి మార్చుకుం టుందని అనుకోవడం పొరపాటు. అక్కడ ఉగ్రవాదులు ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్నారు. అందువల్ల పాక్‌ను ఎన్నిసార్లు హెచ్చరించినా మార్పు రాదు.




## ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్‌కు రాజ్‌నాథ్‌కు ఆహ్వానం

**ఢిల్లీలో కేంద్ర రక్షణ శాఖ మంత్రితో సీఎం భేటీ**

**ఎయిర్‌షో, డిఫెన్స్ ప్రదర్శనలకు సహకారం కోరిన రాష్ట్ర ప్రభుత్వం**

**ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టు, డీఆర్‌డీఎల్ ప్రాజెక్టులపై చర్చ**

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2 (డిజైనర్ టెక్ గురు ప్రతినిధి): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్–2026కు హాజరు కావాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను ఆహ్వానించారు. ఢిల్లీలో ఆయనతో సమావేశమైన సీఎం, భారత్ ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 7 నుంచి 9వ తేదీ వరకు ఈ సదస్సు నిర్వహించనున్నట్లు వివరించారు. సదస్సులో భాగంగా నిర్వహించే డిఫెన్స్ ఎక్స్‌పో–2026ను ప్రారంభించాలని కేంద్ర మంత్రిని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడులు, రక్షణ రంగ అవకాశాలకు సంబంధించిన పలు అంశాలపై ఇద్దరు నేతలు చర్చించారు.

డిఫెన్స్ ఎక్స్‌పో–2026లో ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాలకు సంబంధించిన ప్రత్యేక సదస్సులు నిర్వహించనున్నట్లు సీఎం తెలిపారు. ప్రతిష్టాత్మక ఎయిర్‌షోతో పాటు పారిశ్రామిక ప్రదర్శనలు, భూ రక్షణ వ్యవస్థల ప్రత్యక్ష ప్రదర్శనలు కూడా ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. దేశవ్యాప్తంగా రక్షణ రంగ పరిశ్రమలు, స్టార్టప్‌లు, యువ శాస్త్రవేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉందని చెప్పారు. ఇలాంటి వేదికలో రాజ్‌నాథ్ సింగ్ పాల్గొని మార్గనిర్దేశం చేస్తే దేశ యువతకు, పరిశ్రమలకు మరింత స్ఫూర్తి లభిస్తుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో డిఫెన్స్ ఎక్స్‌పోను విజయవంతంగా నిర్వహించేందుకు కేంద్ర రక్షణ శాఖ పూర్తి సహకారం అందించాలని సీఎం కోరారు. ముఖ్యంగా ఎయిర్‌షో నిర్వహణకు అవసరమైన గగనతల అనుమతులు మంజూరు చేయడంతో పాటు భారత వైమానిక దళానికి చెందిన విమానాలు, సూర్యకిరణ్, సారంగ్ ఏరోబాటిక్ బృందాలు ప్రదర్శనల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. స్టాటిక్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రదర్శనతో పాటు భూ, నౌకా, వైమానిక దళాలకు చెందిన అత్యాధునిక రక్షణ వ్యవస్థలను కూడా ప్రదర్శనలో ఏర్పాటు చేయాలని కోరారు. రక్షణ రంగ ప్రభుత్వ సంస్థలు, పరిశోధనా సంస్థల భాగస్వామ్యంపై కూడా సీఎం ప్రత్యేకంగా ప్రస్తావించారు. హెచ్‌ఏఎల్, బీఈఎల్, బీడీఎల్, ఎండీఎల్ వంటి ప్రభుత్వ రంగ సంస్థలు, డీఆర్‌డీఓ ప్రయోగశాలలు పెద్ద ఎత్తున పాల్గొని స్వదేశీ రక్షణ సాంకేతికతను ప్రదర్శించాలని సూచించారు. విదేశీ రక్షణ శాఖ ప్రతినిధులు, అంతర్జాతీయ రక్షణ సంస్థలు, ద్వైపాక్షిక రక్షణ బృందాలతో సమావేశాలు నిర్వహించేందుకు కేంద్ర రక్షణ శాఖ సహకారం అందించాలని కోరారు. దీంతో తెలంగాణను రక్షణ తయారీ, పరిశోధన రంగాల్లో అంతర్జాతీయ కేంద్రంగా తీర్చిదిద్దే అవకాశాలు మరింత పెరుగుతాయని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ విమానాశ్రయ ప్రాజెక్టు పురోగతిని కూడా సీఎం రాజ్‌నాథ్ సింగ్‌కు వివరించారు. విమానాశ్రయం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 750 ఎకరాల భూమిని సేకరించిందని, రక్షణ శాఖ సూచనల మేరకు మరో 750 ఎకరాలు సేకరించి మొత్తం 1500 ఎకరాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. విమానాశ్రయ అభివృద్ధి ఉత్తర తెలంగాణ ఆర్థిక పురోగతికి దోహదపడుతుందని సీఎం పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుకు కేంద్రం నుంచి అవసరమైన సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలంలో డీఆర్‌డీఎల్ ఆధ్వర్యంలో చేపట్టనున్న ప్రతిష్టాత్మక రక్షణ పరిశోధన ప్రాజెక్టుపై కూడా చర్చ జరిగింది. ఈ ప్రాజెక్టు కోసం 416.18 ఎకరాల భూమిని కేటాయించేందుకు టీజీఐఐసీ ఇప్పటికే అంగీకరించిందని సీఎం వివరించారు. మొత్తం భూమిని సంవత్సరానికి కేవలం రూ.1 నామమాత్రపు లీజు అద్దెతో 33 సంవత్సరాల పాటు కేటాయించనున్నట్లు తెలిపారు.

## పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు

### అమెరికా, ఇరాన్‌ల మధ్య పరస్పర దాడులు

టెహ్రాన్,సెప్టెంబర్2(ఆర్ఎన్ఎ): పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు మొదలయ్యాయి. అమెరికా దాడులతో మళ్లీ అనిశ్చితి ఏర్పడింది. మంగళవారం రాత్రి అమెరికా దాడులు చేయడంతో ఇరాన్ కూడా ప్రతీకార దాడులకు దిగింది. ఇందుకు సంబంధించి ఇరాన్ మీడియాలో పలు కథనాలు వెలువడ్డాయి. ఇరాక్, జోర్డాన్‌పై ఇరాన్ ప్రత్యేక సైనిక దళం ఐఆర్‌జీసీ దాడి చేసింది. కువైత్, బహ్రెయిన్‌లో కూడా పేలుళ్లు సంభవించాయి. సిరిక్ ప్రాంతంలో అమెరికా దాడి వల్ల ఓ పెళ్లింట విషాదం సంభవించిందని ఇరాన్ మీడియా పేర్కొంది. ఓ చిన్నారి సహా నలుగురు మృతి చెందారని, 50 మంది గాయపడ్డారని తెలిపింది. ఈ ఉదంతంపై ఇరాన్ సుప్రీం లీడర్ మండిపడ్డారు. యూఎస్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. యూఎస్‌కు తమ సైన్యం మర్చిపోలేని గుణపాఠం చెబుతుందని ఐఆర్‌జీసీ ప్రతినిధి హుస్సేన్ మొహబి పేర్కొన్నారు. ఈ దాడులు ఎందుకు చేశామా? అని చింతించేలా చేస్తామని హెచ్చరించారు. అయితే, హోర్ముజ్‌లో కమర్షియల్ నౌకలపై ఇరాన్ దాడి చేసే ప్రయత్నం చేయడంతోనే తాము దాడులు చేయాల్సి వచ్చిందని యూఎస్ సెంట్రల్ కమాండ్ తెలిపింది. మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకూ దాడులు కొనసాగాయని పేర్కొంది. ఇక తమ భూభాగం వైపు వస్తున్న 13 బాలిస్టిక్ మిసైల్స్‌ను మార్గమధ్యంలోనే ధ్వంసం చేశామని జోర్డాన్ మిలిటరీ పేర్కొంది. మరో మూడు మిసైల్స్ నిర్మానుష్య ప్రాంతంలో కూలిపోయాయని తెలిపింది. ఇరాన్ దాడుల వల్ల ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని చెప్పింది. బుధవారం ఉదయం ఇరాన్ ప్రయోగించిన పలు మిసైల్స్‌ను అడ్డుకున్నామని మరో ప్రకటనలో కువైట్ తెలిపింది.



## రాష్ట్రపతితో నితిన్ నబిన్ భేటీ

న్యూఢిల్లీ,సెప్టెంబర్2(ఆర్ఎన్ఎ): రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ భేటీ అయ్యారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై ఇరువురు చర్చించినట్లు సమాచారం. ఇటీవల బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన నితిన్ నబిన్ మర్యాద పూర్వకంగా రాష్ట్రపతిని కలిసినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ఫొటోలను నితిన్ నబిన్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈరోజు నేను గౌరవనీయ రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము గారిని మర్యాదపూర్వకంగా కలిశాను. యన సౌమ్య స్వభావం, దేశానికి చేసిన అచంచలమైన సేవ మనకు ఎంతో నేర్పుతాయి. ఆయన మార్గదర్శనం మన దేశం, సమాజం యొక్క ఉన్నతి కోసం అవిశ్రాంతంగా పనిచేయడానికి మనకు నూతన శక్తిని, స్ఫూర్తిని ఇస్తుంది.' అని నితిన్ నబిన్ రాసుకొచ్చారు.

## వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

మొదటి పేజీ తరువాయి

చిరస్థాయిగా నిలిచిపోయారని సీఎం పేర్కొన్నారు. ప్రజల హృదయాల్లో ఆయనకు ప్రత్యేక స్థానం ఉందని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి, డాక్టర్ వైఎస్సార్ పాలన రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి కొత్త దిశానిర్దేశం చేసిందని కొనియాడారు. రైతులు, విద్యార్థులు, పేదలు, సామాన్య ప్రజల సంక్షేమాన్ని కేంద్రబిందువుగా చేసుకుని ఆయన చేపట్టిన కార్యక్రమాలు ఇప్పటికీ ప్రజల మదిలో నిలిచి ఉన్నాయని చెప్పారు. ప్రజా సమస్యలను అర్థం చేసుకుని వాటి పరిష్కారానికి కృషి చేసిన అరుదైన నాయకుల్లో వైఎస్సార్ ఒకరని పేర్కొన్నారు.

సాగునీటి రంగానికి పెద్దపీట వేస్తూ చేపట్టిన జలయజ్ఞం ప్రాజెక్టులు రాష్ట్ర వ్యవసాయ రంగానికి ఊతమిచ్చాయని సీఎం గుర్తు చేశారు. అలాగే ఔటర్ రింగ్ రోడ్ వంటి మౌలిక వసతుల ప్రాజెక్టులు హైదరాబాద్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాయని చెప్పారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని వైఎస్సార్ తీసుకున్న నిర్ణయాలు రాష్ట్ర పురోగతికి బాటలు వేసాయని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా రైతుల రుణమాఫీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ వంటి సంక్షేమ పథకాల ద్వారా కోట్లాది మంది ప్రజలకు ప్రయోజనం చేకూరిందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యంగా పేదలకు నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొచ్చిన ఆరోగ్యశ్రీ పథకం దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచిందని అన్నారు. సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా వైఎస్సార్ పాలన సాగిందని గుర్తు చేశారు.

వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన నివాళి కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. మంత్రి జి. వివేక్ వెంకటస్వామి, హర్కర వేణుగోపాలరావు, ఎంపీలు ఎం. అనిల్ కుమార్ యాదవ్, డాక్టర్ మల్లు రవి, సురేశ్ షెట్కార్, పోరిక బలరాం నాయక్ తదితరులు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన సేవలను స్మరించుకుంటూ తమ జ్ఞాపకాలను పంచుకున్నారు. వైఎస్సార్ రాజకీయ జీవితం ప్రజా సంక్షేమం, అభివృద్ధి, సేవా దృక్పథానికి ప్రతీకగా నిలిచిందని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు. ఆయన అమలు చేసిన అనేక పథకాలు ఇప్పటికీ ప్రజల జీవితాల్లో ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర రాజకీయ చరిత్రలో ప్రజల కోసం నిరంతరం శ్రమించిన నాయకుడిగా వైఎస్సార్ పేరు చిరస్థాయిగా నిలిచి ఉంటుందని నివాళి కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కొనియాడారు.

## “ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త” లక్ష్యంతో..

# విజయవాడలో MSME గ్రోత్ వర్క్‌షాప్

విజయవాడ, సెప్టెంబర్ 2, 2026: “ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త (One Family -- One Entrepreneur) అనే లక్ష్యంతో మీెవీజు గ్రోత్ వర్క్‌షాప్‌ను బుధవారం విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ (SPAV) ఆడిటోరియం, ITI కళాశాల పక్కన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మీెవీజు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (MSME-DC) మరియు NTR జిల్లా జిల్లా పరిశ్రమల కేంద్రం (DIC), విజయవాడ సంయుక్తంగా నిర్వహించాయి. కార్యక్రమాన్ని గౌరవనీయులైన మీెవీజు మంత్రి శ్రీ కె. శ్రీనివాస్ గారు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న మీెవీజు గ్రోత్ వర్క్‌షాప్‌లలో భాగంగా చీ= జిల్లాలో నిర్వహించిన తొలి కార్యక్రమం ఇదే. కార్యక్రమంలో విజయవాడ ఈస్ట్ నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే శ్రీ గద్దె రామ్మోహన్ గారు, ఎన్ టీ ఆర్ జిల్లా కలెక్టర్ జి. లక్ష్మీశ మీెవీజు–ఙజ జజుూ శ్రీ విశ్వ గారు, మీెవీజు–ఙజ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ ఎ. సుధాకర్ గారు, NTR జిల్లా DIC జనరల్ మేనేజర్ శ్రీ ఎం. మధు గారు, PD-DRDA, PD-MEPMA, ZM-APPIIC, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, మీెవీజు అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే శ్రీ గద్దె రామ్మోహన్ గారు మాట్లాడుతూ, కుటుంబాల ఆర్థిక అభివృద్ధిలో విద్య, నైపుణ్యాభివృద్ధి మరియు స్వయం ఉపాధి ఎంతో ముఖ్యమైనవని తెలిపారు. విద్యార్థులు, యువత మరియు నిరుద్యోగులు అందుబాటులో ఉన్న శిక్షణా కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని సూచించారు. ప్రతి కుటుంబం నుంచి కనీసం ఒకరు పారిశ్రామికవేత్తగా మారే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

గౌరవ MSME మంత్రి శ్రీ కె. శ్రీనివాస్ గారు మాట్లాడుతూ, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలను ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా CMEGP, Cluster Development Programme (CDP) తదితర పథకాల ద్వారా లభించే ఆర్థిక, సాంకేతిక మరియు సంస్థాగత సహాయాన్ని ఉపయోగించుకుని కొత్త పరిశ్రమలను స్థాపించాలని కోరారు. ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయడం ద్వారా స్వయం ఉపాధితో పాటు ఇతరులకు కూడా ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని తెలిపారు.

వర్క్‌షాప్‌లో భాగంగా ×అఎఋ ాఏీజు ఖీశీతీబఎ,ాూఝఓశీఅ, ఔఝశ్రీఝతీ తదితర సంస్థలకు చెందిన ప్రముఖ వక్తలు, పరిశ్రమ నిపుణులు పాల్గొని పారిశ్రామికవేత్తలకు విలువైన అవగాహన కల్పించారు. డిజిటల్ వ్యాపారం, ఈ–



కామర్స్, మార్కెట్ యాక్సెస్, మార్కెటింగ్, వ్యాపార విస్తరణ, మీెవీజులకు జాతీయ మరియు అంతర్జాతీయ మార్కెట్ అవకాశాలు తదితర అంశాలపై వారు వివరించారు.

ఈ కార్యక్రమానికి స్వయం సహాయక సంఘాల సభ్యులు, CITD, CIPET, జన శిక్షణ సంస్థ, RSETIలకు చెందిన నిరుద్యోగ శిక్షణార్థులు, సాంకేతిక విద్యాసంస్థల విద్యార్థులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు మరియు ఇప్పటికే పరిశ్రమలు నిర్వహిస్తున్న మీెవీజు పారిశ్రామికవేత్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

వర్క్‌షాప్ ద్వారా ప్రభుత్వ పథకాలు, రుణ సౌకర్యాలు, నైపుణ్య శిక్షణ, డిజిటల్ ప్లాట్‌ఫారాలు, మార్కెట్ అనుసంధానం, ఈ-కామర్స్ మరియు మీెవీజు అభివృద్ధి అవకాశాలపై పాల్గొన్న వారికి అవగాహన కల్పించారు.

“ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త” అనే లక్ష్యాన్ని సాకారం చేయడం ద్వారా యువతలో స్వయం ఉపాధిని ప్రోత్సహించడం, ఉపాధి అవకాశాలను పెంపొందించడం, మీెవీజు రంగాన్ని బలోపేతం చేయడం మరియు NTR జిల్లా, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక అభివృద్ధికి మరింత ఊతం ఇవ్వడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా నిలిచింది.




## మహిళలు పారిశ్రామికవేత్తలుగా మారితేనే సమాజ ప్రగతి

**విజయవాడలో ఏపీ ఎంఎస్ఎంఈ ఎంఎస్ఎంఈ సదస్సు**

**ప్రతి ఇంటా ఒక పారిశ్రామికవేత్తే లక్ష్యం : మంత్రి కొండపల్లి**

అమరావతి / విజయవాడ, సెప్టెంబర్ 2 : మహిళలు అందరూ పారిశ్రామికవేత్తలుగా ఎదిగితేనే రాష్ట్రం, దేశంతో పాటు సమాజ ప్రగతిచక్రం మారుతుందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. బుధవారం విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ & ఆర్కిటెక్చర్ భవనంలో ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం, జిల్లా పరిశ్రమల కేంద్రం, ఏపీ ఎంఎస్ఎంఈ డీసీ, ఇండియా ఎస్ఎంఈ ఫోరమ్ భాగస్వామ్యంతో జరిగిన ఎంఎస్ఎంఈ గ్రోత్ వర్క్ షాప్‌లో కొండపల్లి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త నినాదానికి అనుగుణంగా రాష్ట్రంలోని యువత, మహిళలు, డ్వాక్రా మహిళలు, నూతన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడమే ఈ సదస్సు ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఎంఎస్ఎంఈలతో దేశ జీడీపీలో 30 % ఆదాయంతో పాటు 50 %కు పైగా ఉద్యోగాల కల్పన జరుగుతోందన్నారు. నియోజకవర్గస్థాయిలో కూడా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలన్న లక్ష్యంతోనే ప్రతి నియోజకవర్గంలోనూ ఒక ఎంఎస్ఎంఈ పార్కును ఏర్పాటు చేస్తున్నామని.. ఇప్పటికే 19 పార్కులు ప్రారంభించగా.. మరో 138 పార్కులు పురోగతిలో ఉన్నాయని.. వీటిద్వారా 2876 పారిశ్రామిక యూనిట్లు ఏర్పాటు చేసి రు. 8 వేల కోట్ల పెట్టుబడితో 1.03 లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్నామని కొండపల్లి పేర్కొన్నారు. ఇక కొత్త ఇండస్ట్రీల ఏర్పాటు కోసం సీఎంఈపీ పథకంలో రు. 300 కోట్లు కేటాయిస్తున్నట్లు మంత్రి చెప్పారు. డ్వాక్రా మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ఎన్నో ప్రోత్సాహకాలు అందజేస్తోందని.. వారు తీసుకునే డ్వాక్రా లోన్లపై ప్రతి యేడాది రు. 33, 500 వరకు ప్రాసెసింగ్ చార్జీలు ముఖ్యమంత్రి గారు రద్దు చేయించారని.. గ్రామీణ బ్యాంకుల వడ్డీని 13 % నుంచి 12 శాతంకు తగ్గించినట్లు తెలిపారు.

మరో అతిథి విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ ఒక మహిళ ఒక పారిశ్రామిక వేత్త అన్న ముఖ్యమంత్రి నినాదాన్ని నిజం చేయాలంటే మహిళలు అందరూ సబ్సిడీల గురించి ఆలోచించకుండా... ప్రభుత్వం ఇచ్చిన పెట్టుబడిని సద్వినియోగించుకుని విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా ఎదిగి.. మరి కొంతమందికి ఉపాధి కల్పించాలన్నారు. అప్పుడే దేశ రాష్ట్ర, దేశ జీడీపీ పెరుగుతందంతో పాటు ఆర్థికాభివృద్ధి జరుగుతుందన్నారు. యువకుడు అయిన మంత్రి కొండపల్లి ఎంఎస్ఎంఈల అభివృద్ధి కోసం నిరంతరం కష్టపడుతున్నారంటూ ప్రశంసించారు.

ఈ వర్క్‌షాప్‌లో మెటా (పీమ్స్), అమెజాన్ గ్లోబల్ సెల్లింగ్, వాల్‌మార్ట్ వృద్ధి, సిబిఐ-నీతి ఆయోగ్ (DX EDGE) వంటి అంతర్జాతీయ, జాతీయ దిగ్గజ సంస్థలు మరియు వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లు డిజిటల్ రంగానికి మారడం, ఈ–కామర్స్ సేవలు పొందడం, ఎగుమతుల అవకాశాలు పెంచుకోవడం, బ్యాంకింగ్ రుణాలు మరియు జీరో డిఫెక్ట్ జీరో ఎఫెక్ట్ (జెడ్) సర్టిఫికేషన్ వంటి అంశాలపై హాజరైన వారికి అవగాహన కల్పించాయి. ఇక రాంప్ (ూూఞ) ప్రోగ్రామ్ కింద ఈ అవగాహన సదస్సులను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్నారు. విజయవాడ తర్వాత కృష్ణా, కాకినాడ, పల్నాడు మరియు గుంటూరు జిల్లాల్లో దశలవారీగా ఈ వర్క్‌షాప్‌లను ఏర్పాటు చేసి, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు పూర్తి సహకారాన్ని అందించనున్నారు.

ఈ కార్యక్రమంలో ఏపీ ఎంఎస్ఎంఈ సీఈఓ విశ్వమనోహరన్, ఎంఎస్ఎంఈ ఈడీ సుధాకర్ జిల్లా పరిశ్రమల కేంద్రం అధికారులు, పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

### రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు శ్రీ బి కాంతారావు జాతీయ ఆహార భద్రతా పథకం..

# ఎన్టీఆర్ జిల్లాలో పర్యటన

ఈ పర్యటనలో ఆయన రేషన్ షాపులు అంగన్వాడీ కేంద్రాలు మధ్యాహ్న భోజన పథ కం అమలు తీరును స్వయంగా పరిశీలించారు. ఈ క్రమంలో భాగంగా సింగ్ నగర్‌లో ఉన్నటువంటి అంగన్వాడీ కేంద్రాలని సందర్శించారు, సింగ్ నగర్ 7 అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల హాజరు పట్టిలో పిల్లల సంఖ్యకు మించి ఎక్కువగా నమోదు చేయటాన్నీ గుర్తించిన ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి కేంద్ర నిర్వాహకురాలపై తగు చర్యలు తీసుకోవాలని ఐసిడిఎస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సింగ్ నగర్ లో ఉన్న రేషన్ డిపో 0684101 తనిఖీ చేసిన ఆయన రేషన్ షాప్ తో కలిపి కిరాణా షాప్ ని నిర్వహించడాన్ని తప్పుపట్టారు. వెంటనే దీన్ని తొలగించాలని అధికారులకు సూచనలు చేశారు. అదేవిధంగా షాప్ లో ప్లాస్టిక్ సంచులతో బియ్యం దాచి పెట్టడాన్ని గుర్తించిన ఆయన రేషన్ షాప్ డీలర్ కి మెమో జారీ చేశారు. మరోసారి ఇటువంటి సంఘటనలు పునరావృతమైతే షాప్ లైసెన్స్ ని ని రద్దు చేస్తామని హెచ్చరించారు. నిడమానూరు లో



ఉన్న రేషన్ షాప్ 0616005 తనిఖీ చేసి గోనె సంచిలో ఉండవలసిన బియ్యం ప్లాస్టిక్ సంచుల్లో ఉండడాన్ని గమనించి సదరు డీలర్ కు మేము ఇవ్వాల్సిందిగా సివిల్ సప్లై అధికారులు నీ ఆదేశించారు. అనంతరం నిడమనూరు ఉన్నత పాఠశాల భోజన పథకాన్ని పరిశీలించి పిల్లలతో కలిసి ముచ్చటిస్తూ నేల మీద కూర్చొని భోజనం చేశారు. విద్యార్థులు భవిష్యత్తులో భావి భారత పౌరులుగా ఎదిగి సేవ చేయాలని హిత బోధ చేశారు. స్టాకు రికార్డులు పరిశీలించగా 600 చెక్కీలు అదనంగా ఉండడం గుర్తించి దీనిపై తగు వివరణ ఇవ్వవలసిందిగా డీఈవో చంద్రకళ నీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారులు ఐసిడిఎస్ అధికారులు విద్యాశాఖ అధికారులు ఫుడ్ సేఫ్టీ అధికారులు లీగల్ మెట్రాలజీ అధికారులు బిసి సాంఘిక సంక్షేమ ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు పాల్గొన్నారు.

## వైఎస్ వర్ధంతి సందర్భంగా నివాళులు

తండ్రితో అనుబంధం తలచుకుంటూ జగన్ భావోద్వేగ పోస్ట్

అమరావతి,సెప్టెంబర్2(ఆర్ఎన్ఎ): డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా.. తెలుగు రాష్ట్రాల్లో ఆయన అభిమానులు, పలువురు నేతలు ఆయన్ని స్మరించుకున్నారు. వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోషల్ మీడియా వేదికగా ఓ భావోద్వేగ సందేశాన్ని పోస్టు చేశారు. 'మిస్ యూ ఆల్వేస్, డాడ్! యూ విల్ ఫరెవర్ బీ మై ఇన్‌స్పిరేషన్' అంటూ తండ్రిని తలచుకున్నారు.వైఎస్సార్ తనకు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తారని జగన్ పేర్కొన్నారు. తండ్రితో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ.. ఆయన జ్ఞాపకాలను స్మరించారు. అంతకు ముందు.. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద వైఎస్ జగన్ కుటుంబ సభ్యులతో, పార్టీ కేడర్‌తో కలిసి నివాళులర్పించిన విషయం తెలిసిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన వ్యక్తి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి. పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించిన ఆయన.. ప్రజల మనసుల్లో 'వైఎస్సార్'ను చిరస్థాయిగా నిలబెట్టింది. అయితే 2009 సెప్టెంబర్ 2న జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో ఆయన కన్నుమూశారు. ఆయన మృతికి నేటితో పదిహేడేళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా వైఎస్సార్‌ను స్మరించుకుంటూ తెలుగు రాష్ట్రాల్లో నివాళులర్పిస్తున్నారు. ఇటు వైఎస్సార్ వారసుడిగా రాజకీయాల్లోకి వచ్చిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. ఆయన అడుగుజాడల్లోనే సంక్షేమానికి పెద్దపీట వేశారు. తన తండ్రి ఆశయాలను కొనసాగిస్తూ ఏపీకి ముఖ్యమంత్రిగా పేదలు, మహిళలు, రైతులు, విద్యార్థులు, వివిధ వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారు.

## నేపాల్‌లో మళ్లీ వర్షాలు

**ఉప్పొంగుతున్న మూడు ప్రధాన నదులు**

ఖాట్మండ్,సెప్టెంబర్2(ఆర్ఎన్ఎ): నేపాల్‌కు మరోసారి వరద ముప్పు పొంచి ఉంది. దేశంలోని వివిధ ప్రాంతాల్లో కురిసిన వర్షాల కారణంగా మూడు ప్రధాన నదులలో నీటి మట్టాలు డేంజర్ మార్క్‌ను దాటాయి. నేపాల్ వరద అంచనా విభాగం వెల్లడించిన వివరాల ప్రకారం.. బుధవారం ఉదయం 6 గంటల సమయంలో సున్ కోషి, బుధి గండకి, మహాకాళి నదులలో నీటి మట్టాలు హెచ్చరిక స్థాయిని దాటి ప్రవహిస్తున్నాయి. దీంతో మధ్య, పశ్చిమ, తూర్పు ప్రాంతాల ప్రజలకు అధికారులు వరద హెచ్చరికలు జారీ చేశారు.

లామ్‌జంగ్ జిల్లాలోని మార్స్యాంగ్డి నదిలో కూడా నీటి మట్టం మంగళవారం అర్ధరాత్రి డేంజర్ మార్క్ దాటిందని అధికారులు వెల్లడించారు. ముంపు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నేషనల్ డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ అండ్ మేనేజ్‌మెంట్ అథారిటీ సూచించింది. దేశంలోని అనేక ప్రాంతాల్లో నిరంతరం వర్షాలు కురుస్తుండడంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. బుధవారం నాటికి నేపాల్, టిబెట్‌లలో కలిపి మరణాల సంఖ్య 1,130కి పెరిగింది. ఇప్పటి వరకు 1,113 మృతదేహాలకు పోస్ట్‌మార్టం.. చట్టపరమైన గుర్తింపు ప్రక్రియలు పూర్తయ్యాయని అధికారులు వెల్లడించారు. 95 మృతదేహాలను బంధువులకు అప్పగించామన్నారు. గుర్తింపులేని 911 మృతదేహాల వివరాలను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశామన్నారు. ఇప్పటి వరకు 6,541 మందిని రక్షించగా..4,858 మంది గల్లంతయ్యారు. 7,912 మంది సిబ్బంది గాలింపు చర్యల్లో పాల్గొంటున్నారు.

# మైనారిటీ మహిళల స్వయం ఉపాధికి చేయూత



**రంగారెడ్డి, సెప్టెంబర్ 2**

మైనారిటీ మహిళల ఆర్థిక సాధికారత, స్వయం ఉపాధికి తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ పేర్కొన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లాలో తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ (టీజీఎంఎఫ్‌సీ) చైర్మన్ మొహమ్మద్ ఒబేదుల్లా కోత్వాల్‌తో కలిసి మైనారిటీ లబ్ధిదారులకు ఆర్థిక సాయం, జీవనోపాధి ప్రోత్సాహకాలను మంత్రి పంపిణీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు మైనారిటీల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకువస్తున్నాయని తెలిపారు. 'ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన' పథకం కింద 278 మంది మైనారిటీ వితంతు మహిళలకు ఒక్కొక్కరికి రూ. 50 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. మహిళలు తమ కుటుంబాల ఆర్థిక స్థితిని మెరుగుపరుచుకోవడంతో పాటు స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవడానికి ఈ సాయం ఉపయోగపడుతుందని మంత్రి పేర్కొన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన రాష్ట్ర అభివృద్ధికి కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. అదేవిధంగా 'మైనారిటీ కమ్యూనిటీకి తుర్క కాశా పునరావాసం' పథకం కింద 13 మంది తుర్క కాశా ముస్లిం కమ్యూనిటీ సభ్యులకు ఒక్కొక్కరికి రూ. 60 వేల విలువైన జనరేటర్లు, టూల్ కిట్లను పంపిణీ చేశారు. వీటి ద్వారా లబ్ధిదారులు స్వయం ఉపాధి పొందడమే కాకుండా తమ జీవనోపాధిని మరింత మెరుగుపరుచుకునే అవకాశం ఉంటుందని మంత్రి తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పరికరాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి అజహరుద్దీన్, రంగారెడ్డి జిల్లా పారిశ్రామికంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతమని అన్నారు. జిల్లాలో ఉపాధి అవకాశాలు విస్తృతంగా ఉన్నందు న మహిళలు, యువత వాటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మహిళలు వృత్తిపరంగా ఎంతో సమర్థులని, వారికి మరిన్ని అవకాశాలు కల్పించడం ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. మైనారిటీల సంక్షేమంపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని మంత్రి తెలిపారు. మదీనా బస్సు అగ్నిప్రమాద బాధిత కుటుంబాలకు తక్షణ సాయం అందించడం, హజ్ ఏర్పాట్ల కోసం రూ. 7 కోట్లు మంజూరు చేయడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. మైనారిటీ వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, చీఫ్ విప్ మరియు ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాశ్ గౌడ్, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, అదనపు జిల్లా కలెక్టర్ కిరణ్మయి, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు, టీజీఎంఎఫ్‌సీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మైనారిటీ మహిళలు, యువత స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా బలోపేతం కావాలని, ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై ధర్మపురిలో బీఆర్ఎస్ భారీ నిరసన



**ధర్మపురి, సెప్టెంబర్ 2,**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో విఫలమైందంటూ ధర్మపురిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ నాయకత్వంలో జరిగిన ఈ ఆందోళనలో పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఖండిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. రైతు రుణమాఫీ, మహిళలకు మహాలక్ష్మి పథకం, నిరుద్యోగ భృతి వంటి కీలక హామీలు ఇప్పటికీ అమలుకు నోచుకోలేదని విమర్శించారు. ప్రజల ఆశలను వమ్ము చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తోందని మండిపడ్డారు. నిరసన కార్యక్రమంలో భాగంగా 420 మీటర్ల పొడవైన భారీ ఫ్లెక్సీని ప్రదర్శిస్తూ ధర్మపురి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ఫ్లెక్సీపై కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు, వాటి అమలుపై ప్రశ్నలు లేవనెత్తుతూ ప్రజలకు అవగాహన కల్పించే ప్రయత్నం చేశారు. ఈ వినూత్న నిరసన స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందన్నారు. ఎన్నికల సమయంలో చెప్పిన మాటలను నిలబెట్టుకోవాలని, ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యల పరి ష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయడం లేదని విమర్శిం చారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యా లను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతోందని నాయకులు తెలిపారు. రాష్ట్రం లోని అన్ని వర్గాల ప్రజలు ప్రభు త్వ పనితీరుపై అసం తృప్తితో ఉన్నారని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజా ప్రతిని ధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హామీల అమ లుపై ప్రశ్నలు లేవనెత్తుతూ నిరసన వ్యక్తం చేశారు. ప్రజలకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు.

# కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై కొత్తగూడెంలో బీఆర్ఎస్ నిరసన




**కొత్తగూడెం, సెప్టెంబర్ 2,**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయిన నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాయి. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర పాల్గొని నిరసనకు నాయకత్వం వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు, అమలు కాని హామీలను ప్రజలకు వివరించేందుకు బీఆర్ఎస్ నాయకులు భారీ ఫ్లెక్సీని ప్రదర్శించారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన గ్యారెంటీలు, వివిధ వర్గాలకు ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలుకు నోచుకోలేదని విమర్శించారు. ప్రజలను మోసం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆరోపించారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ ప్రజల ఆశలను వమ్ము చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని అన్నారు. రైతులు, మహిళలు, యువత, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను వెం టనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజ ల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. నిరసన కార్యక్రమంలో పాల్గొ న్న బీఆర్ఎస్ నాయకులు రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాటల ను నిలబెట్టుకోవడంలో ప్రభుత్వం చిత్తశుద్ధి చూపడం లేదని ఆరోపించారు. ప్రజలకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. భారీ ఫ్లెక్సీ ప్రదర్శనతో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమం కొత్తగూ డెం పట్టణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో నిరసన వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై ఛార్జ్ షీట్ విడుదల చేసిన కేటీఆర్




**హైదరాబాద్, సెప్టెంబర్ 2,**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయిన నేపథ్యంలో ఆ ప్రభుత్వ పాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఛార్జ్ షీట్ విడుదల చేశారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, వాటి అమలు పరిస్థితులు, ప్రజా సమస్యలపై ప్రభుత్వ వైఖరిని ప్రస్తావిస్తూ ఛార్జ్ షీట్‌ను ప్రజల ముందుంచారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలు, వివిధ వర్గాలకు ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైందని కేటీఆర్ ఆరోపించారు. రైతులు, మహిళలు, యువత, నిరుద్యోగులు సహా అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వ విధానాలతో తీవ్ర నిరాశకు గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు. ఛార్జ్ షీట్‌లో రాష్ట్రంలోని పలు రంగాలకు సంబంధించిన అంశాలను ప్రస్తావించినట్లు బీఆర్ఎస్ నేతలు తెలిపారు. వ్యవసా యం, ఉపాధి, సంక్షేమ పథకాలు, మౌలిక సదు పాయాలు, విద్య, ఆరో గ్య రంగాల్లో ప్రభుత్వం చేసిన వాగ్దానాలు అమలుకు నోచు నిఆ రోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలపై ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు హరీష్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, పొన్నాల లక్ష్మయ్య పాల్గొన్నారు. అలాగే ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, సురభి వాణీ దేవి, ఎల్ రమణ, మాజీ ఎంపీలు మాలోత్ కవిత, కేఆర్ సురేశ్‌రెడ్డి, రావుల చంద్రశేఖర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీలు, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు.



# జాతీయ జల భద్రత కోసం ఏకీకృత విధానం అవసరం: ఉత్తమ్ కుమార్ రెడ్డి

**డెస్క్, సెప్టెంబర్ 2,**

దేశవ్యాప్తంగా చేపడుతున్న ప్రతి నీటి సంరక్షణ కార్యక్రమాన్ని ఒకే జాతీయ జల భద్రతా ప్రణాళికలో భాగంగా అమలు చేయాలని తెలంగాణ సాగునీటి, కమాండ్ ఏరియా అభివృద్ధి శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రతిపాదించారు. న్యూఢిల్లీలోని సుష్మా స్వరాజ్ భవన్‌లో కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'జల్ సంచయ్ జన భాగిదారి' సదస్సులో పాల్గొన్న ఆయన, ప్రతి జల సంరక్షణ ఆస్తికి ప్రత్యేక గుర్తింపు సంఖ్య, బాధ్యత వహించే సంస్థ, కొలిచే ఫలితం ఉండేలా జాతీయ స్థాయిలో సమగ్ర విధానం రూపొందించాలని సూచించారు. నీటి భద్రతను కేవలం ఇంజినీరింగ్ కార్యక్రమంగా కాకుండా తాగునీరు, వ్యవసాయం, గ్రామీణ జీవనోపాధి, పట్టణ అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన ప్రజా ఉద్యమంగా చూడాల్సిన అవసరం ఉందన్నారు. వర్షపు నీటి సంరక్షణను ప్రజల భాగస్వామ్యంతో కూడిన ఉద్యమంగా మార్చాలని మంత్రి పేర్కొన్నారు. గృహాలు, వ్యవసాయ భూములు, గ్రామీణ జల వనరుల వద్ద తగిన రీచార్జ్ సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అయితే ప్రతి జల సంరక్షణ పనిని స్థానిక భౌగోళిక పరిస్థితులు, భూగర్భ జలాల లభ్యత, వర్షపాతం నమూనాలు, నీటి అవసరాలను పరిగణనలోకి తీసుకుని శాస్త్రీయంగా రూపొందించాలని చెప్పారు. ప్రస్తుతం ఎంజీఎన్ఆర్ఈజీఎస్, పీఎంకేఎస్‌వై, ఫైనాన్స్ కమిషన్ నిధులు, క్యాంపా, వాటర్‌షెడ్ పథకాలు, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, స్థానిక సంస్థలు, సీఎస్ఆర్ నిధుల ద్వారా నీటి సంరక్షణ పనులు జరుగుతున్నప్పటికీ సరైన సమన్వయం లేకపోవడం వల్ల పునరావృత పనులు, ప్రణాళిక లోపాలు, నిర్వహణ సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు.

ప్రతి జల సంరక్షణ ఆస్తిని జియో ట్యాగింగ్ చేసి ప్రత్యేక గుర్తింపు సంఖ్య కేటాయించాలని, దానిని నిధుల మూలం, నిర్వహణ బాధ్యతలతో అనుసంధానం చేయాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రతిపాదించారు. కేవలం నిర్మాణాల సంఖ్య ఆధారంగా కాకుండా, ఎంత నీటి నిల్వ పెరిగింది, భూగర్భ జలాలు ఎంత మేర పునరుద్ధరించబడ్డాయి, నీటి మట్టాలు ఎంత పెరిగాయి, ఏడాది పొడవునా నీటి లభ్యత ఎంత మెరుగుపడింది వంటి అంశాల ఆధారంగా పనితీరును అంచనా వేయాలని సూచించారు. తెలంగాణలో 44,360 చెరువులు, కుంటలు ఉండగా వాటిలో 28,739 చోట్ల పనులు చేపట్టి, 22,428 జల వనరుల పునరుద్ధరణ పూర్తిచేసినట్లు తెలిపారు. జల్ సంచయ్ జన భాగిదారి కార్యక్రమంలో 2025 సంవత్సరానికి తెలంగాణ ఉత్తమ రాష్ట్రంగా గుర్తింపు పొందిందని మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలోని 13 జిల్లాలు దేశవ్యాప్తంగా నీటి సంరక్షణలో అగ్ర 50 జిల్లాల్లో స్థానం సంపాదించాయని చెప్పారు. రాష్ట్రంలోని 74 ప్రధాన, మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టుల ద్వారా 74.51 లక్షల ఎకరాలకు సాగునీటి సామర్థ్యం సృష్టించామని, మరో 53.18 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశాలు ఉన్నాయని వివరించారు. 2026-29 కాలానికి రూ. 46,110 కోట్ల వ్యయంతో 17.28 లక్షల ఎకరాలకు సాగునీటి సౌకర్యాలు కల్పించే ప్రణాళిక అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

రాష్ట్రంలోని 159 ప్రధాన, మధ్యతరహా రిజర్వాయర్ల మొత్తం నిల్వ సామర్థ్యం సుమారు 929 టీఎంసీలు కాగా, 18 ప్రాజెక్టులపై నిర్వహించిన అధ్యయనాల్లో 22.95 శాతం నిల్వ సామర్థ్యం మట్టిపొరల కారణంగా కోల్పోయినట్లు గుర్తించామని మంత్రి తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు లోయర్ మానేరు, మిడ్ మానేరు, కడెం రిజర్వాయర్లలో పైలట్ డీసిల్టేషన్ కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. సుమారు 3.74 టీఎంసీల నిల్వ సామర్థ్యాన్ని పునరుద్ధరించేందుకు 9.51 లక్షల మెట్రిక్ టన్నుల మట్టిని తొలగించే లక్ష్యంతో పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఈ ప్రయోగం విజయవంతమైతే ఎస్సారెస్పీ, నిజాంసాగర్, జూరాల, నాగార్జునసాగర్, మూసీ, పోచారం వంటి ఇతర ప్రధాన ప్రాజెక్టులలో కూడా అమలు చేయనున్నట్లు తెలిపారు. పీఎంకేఎస్‌వై కింద కొనసాగుతున్న అర్హత కలిగిన ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. పర్యావరణ అనుమతుల మంజూరును వేగవంతం చేయడం, రాష్ట్రాల మధ్య నీటి పంపిణీ అంశాల్లో సమన్వయం కల్పించడం, ఎఫ్ఆర్‌బీఎం నిబంధనల్లో సడలింపులు ఇవ్వడం అవసరమన్నారు. వర్షపాతం అంచనాలు, జలాశయాల్లోకి నీటి ప్రవాహం, రిజర్వాయర్ నిర్వహణ, ఆధారపూర్వక నిర్ణయాల కోసం కృత్రిమ మేధస్సు (ఏఐ) సాంకేతికతను విస్తృతంగా వినియోగించాలని కేంద్ర జల సంఘం, జలశక్తి మంత్రిత్వ శాఖలను కోరారు. ప్రతి గ్రామం, పట్టణానికి ప్రత్యేక జల భద్రతా ప్రణాళిక రూపొందించి, వాటిని రాష్ట్ర స్థాయి సమగ్ర ఆస్తుల రిజిస్టర్‌తో అనుసంధానం చేయాలని సూచిస్తూ, నీటి సంరక్షణలో తెలంగాణ అనుభవాలను ఇతర రాష్ట్రాలతో పంచుకునేందుకు సిద్ధంగా ఉన్నామని మంత్రి స్పష్టం చేశారు.



## గ్రామాల రీసర్వేను పకడ్బందీగా పూర్తి చేయాలి

**గద్వాల, సెప్టెంబర్ 2**

జిల్లాలోని గ్రామాల భూముల రీసర్వే ప్రక్రియను కచ్చితత్వంతో, పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సర్వే అధికారులను ఆదేశించారు. బుధవారం గద్వాల పట్టణ శివారులోని సంగాల గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న రీసర్వే పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఆయన, పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. రీసర్వే ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా ప్రతి దశను జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు. భూముల రికార్డులను క్షేత్రస్థాయి పరిస్థితులతో సరిపోల్చి పూర్తి స్థాయిలో పరిశీలించాలన్నారు. రీసర్వేలో భాగంగా ముందుగా గ్రామ సరిహద్దులను కచ్చితంగా గుర్తించి డీమార్కేషన్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సరిహద్దుల నిర్ధారణకు పాత రికార్డులు, రెవెన్యూ పత్రాలు, క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. అనంతరం సర్వే నంబర్ల వారీగా భూములను గుర్తించి పార్సిళ్లుగా రూపొందించాలని తెలిపారు. ప్రభుత్వ భూములు, గ్రామకంఠం, రహదారులు, అసైన్డ్ భూములు, చెరువులు, కుంటలు, గట్లు వంటి భూములను ప్రత్యేకంగా గుర్తించి రికార్డుల్లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. సర్వే పనుల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించాలని కలెక్టర్ సూచించారు. రోవర్, జీపీఎస్ తదితర పరికరాలను సక్రమంగా ఉపయోగించి ప్రతి పాయింట్‌కు సంబంధించిన భౌగోళిక వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు. సిగ్నల్ పూర్తిగా స్థిరపడిన తర్వాతే తుది పాయింట్‌ను నమోదు చేయాలని, తొందరపాటుతో నిర్ణయాలు తీసుకోవద్దని అధికారులకు సూచించారు. సాంకేతిక ప్రమాణాలను పాటించడం ద్వారా భవిష్యత్తులో వివాదాలకు తావు లేకుండా చేయవచ్చని పేర్కొన్నారు. ప్రైవేట్ భూముల సర్వే చేపట్టే తేదీలను ముందుగానే రైతులకు తెలియజేయాలని కలెక్టర్ ఆదేశించారు. సర్వే సమయంలో రైతులు తమ పొలాల వద్ద అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతుల సహకారంతో సర్వే ప్రక్రియ వేగంగా, పారదర్శకంగా పూర్తవుతుందని తెలిపారు. రికార్డుల్లో ఉన్న వ్యక్తి, భూమిని అనుభవిస్తున్న వ్యక్తి వేర్వేరుగా ఉన్న సందర్భాల్లో సంబంధిత వ్యక్తులకు నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసి, వారి అభ్యంతరాలు, ఆధారాలను పరిశీలించాలని ఆదేశించారు. జిల్లాలో ఇప్పటికే జీపీఎస్, సర్వే అంశాల్లో శిక్షణ పొందిన లైసెన్స్ సర్వేయర్లు అందుబాటులో ఉన్నందున వారి సేవలను రీసర్వే పనుల్లో పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. కేటాయించిన సిబ్బంది విధుల్లో సమర్థవంతంగా పాల్గొనేలా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని చెప్పారు. రీసర్వే ప్రక్రియలో ప్రతి దశను నాణ్యతతో నిర్వహించడంతో పాటు సమయపాలనకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. విధుల్లో నిర్లక్ష్యం, అలసత్వం ప్రదర్శించే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. అవసరమైతే మెమోలు, షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని స్పష్టం చేశారు. రీసర్వే ప్రక్రియ జిల్లాలో భూవివాదాల పరిష్కారానికి, భూముల రికార్డుల ప్రక్షాళనకు ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ పర్యటనలో జిల్లా సర్వే ఏడీ నూకరాజు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ గోవిందు తదితర అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 1000 రోజుల పాలనకు నిరసనగా బీఆర్ఎస్ మహాధర్నా



**రామగుండం, సెప్టెంబర్ 2**

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 1000 రోజుల పాలనకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు రామగుండం నియోజకవర్గంలో భారీ ర్యాలీ, మహాధర్నా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్న ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నినాదాలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన చేపట్టాయి. ర్యాలీతో రామగుండం పట్టణంలోని ప్రధాన రహదారులు నినాదాలతో మార్మోగాయి. చౌరస్తా నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు నిర్వహించిన ర్యాలీలో కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారంటీలు, 420 హామీలను ప్రస్తావిస్తూ ప్రత్యేక ఫ్లెక్సీలను ప్రదర్శించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు విమర్శిం చారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ సందర్భంగా మాట్లాడిన పార్టీ నాయకు లు రాష్ట్రంలో రైతులు, నిరుద్యోగులు, మహిళ లు, కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చ డంలో విఫలమైందని విమర్శించారు. సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాల విష యంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపిం చారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కౌశిక్ హరి, కోరుకంటి చందర్, వ్యాల్ల హరీష్ రెడ్డి, రాజిరెడ్డి, విజయరెడ్డి, మేకల సమ్మయ్య, నిమ్మరాజుల రవి, తోకల రమేష్, ఆముల నారా యణ, మహేష్, కిషన్ రెడ్డి, మద్దికుంట శంకర్, పున్నం శశికుమార్, మాదాసు శ్రీని వాస్, ముత్యం లక్ష్మణ్, షాడవేణి రాజు, సజ్జు తదితరు లు పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, సర్పంచులు కూడా హాజరయ్యారు. పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు కొనసా గిస్తామని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబె ట్టుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపి స్తూ భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలు చేపడ తామని హెచ్చరించారు. భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనడంతో మహాధర్నా విజయ వంత మైందని పార్టీ నాయకులు తెలిపారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించే తమ పోరా టం కొనసాగుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రం లో కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని పేర్కొంటూ, ప్రజల తరఫున బీఆర్ఎస్ గళమెత్తుతూనే ఉంటుందని నాయ కులు వెల్లడించారు.

# ఓటర్లను అనవసర పత్రాలతో ఇబ్బంది పెట్టొద్దు

**గద్వాల, సెప్టెంబర్ 2**



మ్యాపింగ్ కాని, అనామిలిస్ జాబితాలో ఉన్న ఓటర్ల నుంచి అనవసర ధ్రువపత్రాలు సేకరించి వారిని ఇబ్బందులకు గురిచేయవద్దని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారమే అవసరమైన పత్రాలను సేకరించాలని స్పష్టం చేశారు. బుధవారం గద్వాల పట్టణంలోని 30వ, 16వ వార్డులకు సంబంధించిన 250, 255, 256 పోలింగ్ స్టేషన్ల పరిధిలో బీఎల్ఓలు నిర్వహిస్తున్న హియరింగ్ ప్రక్రియను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటర్ల నుంచి సేకరించిన పత్రాలను తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. పరిశీలనలో కొందరు బీఎల్ఓలు అవసరానికి మించి ధ్రువపత్రాలు సేకరిస్తున్నట్లు గుర్తించిన కలెక్టర్, ఎన్నికల సంఘం సూచించిన జాబితాలో లేని పత్రాలను ప్రజల నుంచి అడగరాదని స్ప ష్టం చేశారు. అనవసరంగా జిరాక్స్‌లు తీసుకురావాల్సి రావడం వల్ల ప్రజలు అదనపు ఖర్చులు భరించాల్సి వస్తోందని పేర్కొన్నారు. ఒకే పని కోసం పలుమార్లు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి కల్పించవద్దని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా సరళమైన విధానాన్ని అనుసరించాలని ఆదేశించారు. ప్రతి నో మ్యాపింగ్ కేసును ముందుగా ఏ, బీ, సీ కేటగిరీలుగా సరిగ్గా గుర్తించాలని కలెక్టర్ తెలిపారు. ఏ కేటగిరీకి ఎలాంటి పత్రాలు అవసరమో సిబ్బందికి స్పష్టమైన అవగాహన ఉండాలని పేర్కొన్నారు. అవసరమైన వాటికంటే ఎక్కువ పత్రాలు తీసుకోవడం వల్ల ఆన్‌లైన్ పరిశీలనలో సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. తద్వారా దరఖాస్తులు తిరస్కరణకు గురై సిబ్బందికే రెట్టింపు పని పెరిగే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. సరైన అవగాహనతోనే పత్రాల సేకరణ ప్రక్రియ కొనసాగించాలని సూచించారు. మ్యాపింగ్ కాని జాబితాలో ఉన్న ఓటర్ల ఇళ్లకు వెళ్లి ముందుగా నోటీసులు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం అవసరమైన ధ్రువపత్రాల గురించి పూర్తిగా వివరించి వాటిని సేకరించాలని సూచించారు. మొదటి దశలోనే ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించడం ద్వారా పత్రాలు మిస్ కావడం లేదా అదనపు పత్రాలు తీసుకురావాల్సిన పరిస్థితులు నివారించవచ్చన్నారు. ప్రజలను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన లేని క్షేత్రస్థాయి సిబ్బందికి మరోసారి సమగ్ర శిక్షణ నిర్వహించాలని అదనపు ఏఈఆర్ఓను కలెక్టర్ ఆదేశించారు. ఏ, బీ, సీ కేటగిరీల గుర్తింపు, అవసరమైన ధ్రువపత్రాల సేకరణ, ఆన్‌లైన్ అప్‌లోడ్ విధానాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రతి అంశంపై స్పష్టతతో పనిచేయాలని పేర్కొన్నారు. సందేహాస్పద కేసులను వెంటనే తిరస్కరించకుండా ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఓటర్ల హక్కులను పరిరక్షిస్తూ పారదర్శకంగా ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.




## ఇంటర్ విద్యా ప్రమాణాల మెరుగుదలపై కలెక్టర్ సమీక్ష

**సెప్టెంబర్ 2**

ఆదిలాబాద్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం ఇంటర్మీడియట్ విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. జి ల్లా కలెక్టర్ రాజర్షిషా అధ్య క్షతన జరిగిన ఈ సమావే శంలో డీఏఎంసీ సభ్యులు, డీఆర్పీలు, క్లస్టర్ కన్వీనర్లు, సభ్యులు, ప్రభుత్వ జూని యర్ కళాశాలల ప్రిన్సిపా ల్స్ పాల్గొన్నారు. విద్యా ప్ర మాణాల మెరుగుదల, విద్యార్థుల ప్రగతి, కళాశాలల పనితీరు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రస్తుత పరిస్థితి, బోధన విధానాలు, విద్యార్థుల హాజరు శాతం, విద్యా ఫలితాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. విద్యా రంగంలో ప్రభుత్వ లక్ష్యాల సాధనకు అందరూ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో బోధనా ప్రమాణాలను మరింత మెరుగుపరచేందుకు అవసరమైన చర్యలపై సమావేశంలో చర్చించారు.

**విద్యార్థులలో అభ్యాస నైపుణ్యాలను పెంపొందించే కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ప్రతి కళాశాలలో విద్యా వాతావరణాన్ని బలోపేతం చేస్తూ విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ విద్యాశాఖ అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాల పురోగతిని కూడా ఈ సందర్భంగా సమీక్షించారు. క్లస్టర్ కన్వీన ర్లు, డీఆర్పీలు క్షేత్రస్థాయిలో విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని బోధనలో నూతన విధానాలను అనుసరించాలని చెప్పారు. సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ తమ కళాశాలల పనితీరు, ఎదురవుతున్న సమస్యలు, అవసరాలపై కలెక్టర్‌కు వివరించారు. విద్యా ప్రమాణాల పెంపు కోసం తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు అందించారు.**

విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపు, మెరుగైన ఫలితాల సాధనకు కార్యాచరణ ప్రణాళికపై చర్చించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గణేష్ జాదవ్, ప్రభుత్వ జూని యర్ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, విద్యా శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. జిల్లాలో విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, విద్యార్థులకు మెరుగైన అవకాశాలు కల్పించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచే యాలని కలెక్టర్ రాజర్షిషా సూచించారు.

# కాంగ్రెస్ 1000 రోజుల పాలనకు నిరసనగా గద్వాలలో బీఆర్ఎస్ ఆందోళన

**గద్వాల, సెప్టెంబర్ 2**



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తైన నేపథ్యంలో దాని వైఫల్యాలను నిరసిస్తూ జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకుడు బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎన్నికల ముందు కాంగ్రె స్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి బంగ్లా నుంచి కృష్ణవేణి చౌక్ వరకు భారీ ఫ్లెక్సీతో ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెం టీలు, 420 హామీలను గుర్తు చేస్తూ రూపొందించిన ఫ్లెక్సీని ప్రదర్శించారు. ర్యాలీలో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో భాగంగా బీఆర్ఎస్ నాయకులు ప్రజలకు ప్రత్యేకంగా రూపొందించిన 'బాకీ కార్డులు' పంపిణీ చేశారు. ఎన్నికల సమయం లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఇంకా అమలుకా కపోవడాన్ని వాటి ద్వారా ప్రజలకు వివరించారు. రైతులు, మహిళలు, నిరుద్యోగులు, యువతకు ఇచ్చి న హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ప్రజల ఆశలను వమ్ము చేసిన ప్రభు త్వంగా కాంగ్రెస్ నిలిచిపోయిందని విమ ర్శించారు. బాసు హనుమంతు నాయుడు మాట్లా డుతూ ఎన్నికల ముందు ప్రజలను ఆకర్షించేందుకు కాంగ్రె స్ అనేక హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిగా విస్మరించిందని అన్నారు. రాష్ట్రంలో ప్రజలు తీవ్ర నిరాశకు గురవు తున్నారని పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై ప్రభుత్వం స్పందిం చకపోవడం బాధాకరమని విమర్శించారు. తక్షణమే హామీల అమలుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ ఆంజనేయులు గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, మాజీ జడ్పీటీసీలు బాసు శ్యామల హనుమంతు నాయుడు, పద్మ వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పార్టీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించే ప్రయత్నం చేశారు. పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ర్యాలీలో పాల్గొని ప్రభుత్వంపై తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని బీఆర్ఎస్ నేతలు హెచ్చ రించారు. ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ భవిష్యత్తులో కూడా ఇలాంటి నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలి పారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు.

# ఉప్పల్ ఎక్స్ రోడ్ వద్ద బీఆర్ఎస్ ఆందోళన

## బాకీ కార్డుల పంపిణీతో నిరసన వ్యక్తీకరణ

## ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతామన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 2

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తైన నేపథ్యంలో దాని వైఫల్యాలను నిరసిస్తూ ఉప్పల్ నియోజకవర్గంలోని ఉప్పల్ ఎక్స్ రోడ్ వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ నాయకులు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశా రు. ధర్నా కార్యక్రమంలో భా గంగా బీఆర్ఎస్ శ్రేణులు గాడిదలతో వినూత్న నిరసన చేప ట్టారు. అలాగే కాంగ్రెస్



ఎ న్నికల హామీలను గుర్తు చేస్తూ 420 ఫీట్ల భారీ బ్యానర్ ను ప్రదర్శించారు. ఈ బ్యానర్ ద్వా రా ప్రభుత్వం ఇచ్చిన హామీ లు అమలుకాకపోవడాన్ని ఎం డగ ట్టారు. కార్యక్రమం సందర్భం గా పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, మహిళలు, ప్రజలు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సంద ర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని ఆరో పించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయ కుండా ప్రజలను నిరాశపరిచిందని విమ ర్శించారు. రైతు లు, మహిళలు, యువత, నిరుద్యోగులు సహా అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వ వైఖరితో ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కా రంలో ప్రభు త్వం నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తోందని మం డిపడ్డారు. ధర్నాలో భాగంగా బీఆర్ ఎస్ నాయకులు ప్రజల కు బాకీ కార్డుల ను పంపిణీ చేశారు. ఎన్నికల హామీల అమ లులో ప్రభుత్వం ఎంత వెనుకబడి ఉందో వాటి ద్వారా ప్రజ లకు వివరించే ప్రయ త్నం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంట నే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవే ర్చాలని డి మాండ్ చేశారు. హామీల అమలుకు స్పష్ట మైన కార్యాచరణ ప్రకటించాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు తమ పోరాటం కొనసా గుతుందని హెచ్చరించారు. ప్రజల గొంతుకగా పని చేస్తూ ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటి కప్పుడు ఎండగ డతామని పేర్కొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరగాలి: కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

అలంపూర్, సెప్టెంబర్ 2

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగేలా వైద్య సిబ్బంది విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు. బుధవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో వైద్యశాఖ పనితీరుపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సాధారణ ప్రసవాల సంఖ్య పెరగాలని, అవసరం లేకుండా ఇతర ఆసుపత్రులకు రిఫర్ చేయడం తగ్గించాలని ఆదేశించారు. ఆలంపూర్ చౌరస్తా సమీపంలోని ఏరియా ఆసుపత్రిలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నందున అక్కడ సేవలను మరింత విస్తరించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వైద్యాధికారులు తరచుగా మెడికల్ అధికారులతో సమావేశాలు నిర్వహించి పనితీరును మెరుగుపరచాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రతి ఆసుపత్రి సమర్థవంతంగా పనిచేయాలని పేర్కొన్నారు. వివిధ వైద్య పరీక్షల నమూనాలను టీ హబ్‌కు పంపించి సద్వినియోగం చేసుకోవాలని, జిల్లాలో ఎన్సీడీ స్క్రీనింగ్‌ను మరింత పెంచాలని కలెక్టర్ సూచించారు. రక్తపోటు, మధుమేహం వంటి వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించి వారికి అవసరమైన మందులు అందించాలని చెప్పారు. మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ సేవలను సమర్థంగా వినియోగించుకోవడంతో పాటు టీబీ రోగులకు అందిస్తున్న పోషణ్ కిట్లు సక్రమంగా చేరేలా చూడాలని సూచించారు. మలేరియా, డెంగీ వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, అవసరమైన ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించడంతో పాటు ప్రజారోగ్య పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని సూచించారు. రాష్ట్రీయ బాల స్వస్థత కార్యక్రమం ద్వారా విద్యాసంస్థల్లో విద్యార్థులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు హెల్త్ కార్డులు అందించే లక్ష్యంతో వారంలోగా సమగ్ర యాక్షన్ ప్లాన్ రూపొందించి సమర్పించాలని సంబంధిత పీహెచ్‌సీ మెడికల్ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సంధ్య కిరణ్మయి, ప్రోగ్రాం అధికారులు రాజు, రామచంద్రరావు, అస్గర్ అలీ, ప్రసూనరాణి, ఇతర వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. జిల్లాలో ప్రజారోగ్య సేవల మెరుగుదలకు వైద్యశాఖ మరింత చురుకుగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు.



# 420 అడుగుల బ్యానర్‌తో బీఆర్ఎస్ ర్యాలీ

మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 2

బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపు మేరకు మహబూ బ్‌నగర్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనకు నిరసనగా భారీ ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ చౌరస్తా లో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమ యంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ చౌరస్తా నుంచి ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ వరకు 420 అడుగుల భారీ బ్యానర్‌తో ర్యాలీ నిర్వహించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను గుర్తు చేస్తూ ప్రత్యేకంగా రూపొందించిన బ్యానర్‌ను ప్రదర్శించారు. ర్యాలీ మార్గమంతా కార్యకర్తలు నినాదాలు చేస్తూ ప్రభుత్వ వైఖరిని నిరసించారు. భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొనడంతో ర్యాలీ ఆకర్షణగా నిలిచింది. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. రైతులు, నిరుద్యోగులు, మహిళలు, యువత సహా అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఎన్నికల ముందు చెప్పిన మాటలు అధికారంలోకి వచ్చిన తర్వాత మరచిపోయిందని మండిపడ్డారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. ఆందోళన కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ ప్రత్యేకంగా రూపొం దించిన "బాకీ కార్డులు" ప్రజలకు పంపిణీ చేశారు. ఎన్నికల హామీల అమలులో ప్రభుత్వం ఎంత వెనుకబడి ఉందో వాటి ద్వారా వివరించే ప్రయత్నం చేశారు. ప్రజలకు అందాల్సిన ప్రయోజనాలు ఇంకా అందలేదని, ప్రభుత్వం వెంటనే స్పందించి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై తమ పార్టీ నిరంత రం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలు విషయంలో ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రజల తరపు న ప్రశ్నించే బాధ్యతను బీఆర్ఎస్ నిర్వర్తిస్తుందని పేర్కొన్నారు. నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని నినాదాలు చేశారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలు పరిష్కరించే వర కు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రజల ఆశలను నెరవేర్చడంలో విఫలమైన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ భవిష్య త్తులో మరిన్ని ఉద్యమాలు చేపడతామని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు.



# ఓటర్ జాబితా ప్రత్యేక సవరణపై రాజకీయ పార్టీలతో సమీక్ష

ఆదిలాబాద్, సెప్టెంబర్ 2

ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్-2026)ను ఎన్నికల సంఘం మార్గదర్శ కాల ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని కార్యక్రమం అమలుకు సంబంధించిన పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఓటరు జాబితా నాణ్యతను మెరుగుపరచడం, అర్హులైన ప్రతి ఓటరికి ఓటు హక్కు కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఆయన తెలిపారు. సమావేశంలో ఓటర్ జాబితా సవరణ ప్రక్రియ, కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపులకు సంబంధించిన విధివిధా నాలపై చర్చ జరిగింది. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అదే సమయంలో అనర్హ పేర్ల తొలగింపు కూడా నిబంధనల ప్రకారమే జరగాలని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన ప్రతి మార్గదర్శకాన్ని కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా ఈ ప్రక్రియలో చురుకైన పాత్ర పోషించాలని కలెక్టర్ కోరారు. తమ పరిధిలో ఉన్న ఓటర్ల వివరాలను పరిశీలించి అవసరమైన సూచనలు, అభ్యంతరాలను అధికారుల దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటరు జాబితా కీలకమైనదని, దాని విశ్వసనీయతను కాపాడటం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం పెంచేలా పనిచేయాలని సూచించారు. ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, ఎన్నికల సిబ్బంది, బీఎల్‌వోలు పరస్పర సమన్వ యంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను వేగంగా పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. ప్రతి దరఖాస్తును నిష్పక్షపాతంగా పరిశీలించి ఎన్నికల సంఘం నిబంధ నలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వాటిని సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు.

# సైబర్ మోసాలపై విద్యార్థులకు అవగాహన

మెదక్, సెప్టెంబర్ 2,

సైబర్ జాగ్రుకత దివస్ సందర్భంగా మెదక్‌లోని మహాత్మా జ్యోతిబా ఫూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థులకు సైబర్ నేరాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సైబర్ నేరాల విభాగం డీఎస్పీ సుభాష్ చంద్రబోస్ విద్యార్థు లతో మాట్లాడి ప్రస్తుతం జరుగుతున్న వివిధ రకాల ఆన్‌లైన్ మోసాల గురించి వివరించారు. సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరాల విధానా లు కూడా మారుతున్నాయని, ప్రతి ఒక్కరూ అప్రమ త్తంగా వ్యవహ రించడం ద్వారా అనేక మోసాలను నివారించవచ్చని సూచించారు. పెట్టుబడుల పేరుతో సైబర్ నేరగాళ్లు ప్రజలను ఆకర్షిస్తున్న తీరుపై డీఎస్పీ విద్యార్థులకు అవ గాహన కల్పించారు. తక్కువ సమయంలో అధిక లాభా లు వస్తాయని నమ్మించి నకిలీ పెట్టుబడి పథకాల్లోకి ఆకర్షించే మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచిం చారు. సామాజిక మాధ్యమాలు, సందేశాలు, ఫోన్ కాల్స్ ద్వారా వచ్చే అనుమానాస్పద పెట్టుబడి ప్రతిపాదనలను నమ్మి డబ్బులు పంపవద్దని తెలిపారు. పెట్టుబడి పెట్టే ముందు సంబంధిత సంస్థ, వ్యక్తుల విశ్వసనీయతను నిర్ధారించుకోవాలని సూచించారు. డిజిటల్ చెల్లింపు ల విషయంలో కూడా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండా లని సుభాష్ చంద్రబోస్ సూచించారు. తెలి యని వ్యక్తు లు పంపే సందేశాల్లోని అనుమా నా స్పద అను



సంధానాలను తెరవకూడదని, ఎవరికీ వ్యక్తి గత బ్యాం కు వివరాలు, రహస్య సంకేతాలు, ధృవీ కరణ సంకే తాలను తెలియ జేయకూడదని చెప్పా రు. బ్యాంకు లేదా ఇతర ఆర్థిక సంస్థల పేరుతో వచ్చే ఫో న్ కాల్స్, సందే శాలను నమ్మే ముందు వాటి నిజా నిజాలను నిర్ధారించు కోవాలని సూ చించారు. డిజిటల్ లావాదేవీల సమయం లో అప్ర మత్తత పాటించడం ద్వారా ఆర్థిక నష్టాలను నివారిం చవచ్చని వివరించా రు. ఆన్‌లైన్ షాపింగ్ మోసాలపై కూడా విద్యా ర్థులకు డీఎస్పీ అవగాహన కల్పించారు. తక్కువ ధర లకు వస్తువులు అందిస్తా మంటూ ఆకర్షించే నకిలీ వెబ్‌సైట్లు, ప్రకటనల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూ చించారు. వస్తువులు కొనుగో లు చేసే ముందు సం బంధిత విక్రయ సంస్థ విశ్వసనీ యతను పరిశీలిం చాలని తెలిపారు. అనుమానాస్పద అను సంధా నాల ద్వారా చెల్లింపులు చేయకూడదని, తెలియని వ్యక్తులకు బ్యాంకు, వ్యక్తిగత వివరాలను అందించకూడదని చెప్పారు.



# ఎస్ఐఆర్ ప్రక్రియను గడువులోపు పకడ్బందీగా పూర్తి చేయాలి

జనగామ, సెప్టెంబర్ 2,

ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పారద ర్శకంగా, పకడ్బందీగా, ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం నిర్దేశించిన గడువులోపు పూర్తి చేయాలని జనగా మ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదే శించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో ఉండేలా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. బుధ వారం రఘునాథపల్లి మండలంలోని గిద్దెబండ తండా గ్రామపంచాయతీ కార్యాలయంలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఓటర్ల వివరాల పరిశీలన, మ్యాపింగ్, దరఖాస్తుల స్వీకరణ తదితర ప్రక్రియలను స్వయంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు, దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో విధులు నిర్వహి స్తున్న బూత్ స్థాయి అధికారులు ఎంతమంది అందుబా టులో ఉన్నారు, గ్రామాల్లో ఇప్పటివరకు ఎన్ని నోటీసులు జారీ చేశారు, ప్రతిరోజూ ఎన్ని గ్రామాల్లో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు అనే వివరాలను తహసీల్దార్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి అందుతున్న దరఖాస్తుల స్వీకరణ, వాటి పరిశీలన, నమోదు ప్రక్రియ ఎలా కొనసాగుతోందనే అంశాలపై ఆరా తీశారు.

# కాంగ్రెస్ దగా పాలనపై బీఆర్ఎస్ సమరభేరి

, సెప్టెంబర్ 2,



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా దగా పాలన సాగిస్తోందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ సమరభేరి మోగించింది. కాంగ్రెస్ పాల నలో ప్రజలకు ఇచ్చిన 420 హామీలను అమలు చేయకుండా నయవంచనకు పాల్పడుతోందని బీ ఆర్ఎస్ నాయకులు విమర్శిం చారు. ప్రభుత్వ వైఫ ల్యాలు, ప్రజా సమస్యలను ఎత్తిచూపుతూ ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగం గా మునుగోడులో భారీ ధర్నా నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంతో మునుగోడు ప్రాంతంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యం లో నిర్వహించిన ఈ భారీ ధర్నాకు బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చాయి. వంద లాది కార్లు, ద్విచక్ర వాహనాలతో పాటు వేలాది మంది పార్టీ కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ తమ నిరసనను తెలియజేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సమీకరించడంతో మునుగోడు ప్రాంతంలో ధర్నా కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని బీఆర్ ఎస్ శ్రేణులు ఆరోపించాయి. ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికా రంలోకి వచ్చిన కాంగ్రెస్ వాటిని అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని విమర్శిం చారు. హామీల అమలు విషయంలో ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉ ందని పేర్కొన్నారు. హామీల అమలుపై ప్రజల్లో నెలకొన్న అసంతృప్తిని ప్రభుత్వం గుర్తించి తక్షణమే చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. కాంగ్రెస్ పాలనలో అవినీతి, నిరంకుశత్వం పెరిగిపోయాయని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ప్రజల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించకుండా రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తోందని విమర్శిం చారు. ప్రభుత్వ నిర్ణయాలు, పాలనా విధానాలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తుచేస్తూ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడమే ఈ ఆందోళనల ఉద్దేశమని పార్టీ శ్రేణులు తెలిపారు. మునుగోడు గడ్డ గతంలోనూ అనేక ప్రజా ఉద్యమాలకు వేదికగా నిలిచిందని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. అదే స్ఫూర్తితో మరోసారి ప్రజా సమస్యలపై ఉద్యమ గర్జన మొదలైందని తెలిపారు. గ్రామస్థాయి నుంచి పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ధర్నాలో పాల్గొనడం ద్వారా తమ నిరసనను బలంగా వ్యక్తం చేశారు. వందలాది వాహనాలు, వేలాది మంది కార్యకర్తల సమీకరణతో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ తన పోరాటాన్ని మరింత ఉధృతం చేయనున్న సంకేతాలు ఇచ్చింది. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉ ంటామని పార్టీ నాయకులు స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు, హామీల అమలు కోసం భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాల ని బీఆర్ఎస్ శ్రేణులు నిర్ణయించాయి. మునుగోడులో నిర్వహించిన భారీ ధర్నా ద్వారా ప్రభుత్వంపై తమ వ్యతిరేకతను స్పష్టం చేశారు. ప్రజా సమస్యలను విస్మరిస్తే ప్రభుత్వాన్ని నిలదీసేందుకు వెనుకాడబోమని నాయకులు, కార్యకర్తలు హెచ్చరించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పోరాటాన్ని కొనసాగిస్తుందని తెలిపారు. దీంతో మునుగోడు కేంద్రంగా బీఆర్ఎస్ చేపట్టిన ఆందోళన రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.



## టవల్ చుట్టుకుని రంభ బెల్లీ డ్యాన్స్..

90వ దశకంలో తెలుగు చిత్ర పరిశ్రమను ఓ ఊపు ఊపిన అగ్ర కథానాయికల్లో రంభకు ప్రత్యేక స్థానం ఉంది. చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేశ్ వంటి అగ్ర కథానాయకుల సరసన నటించి అప్పట్లో అగ్ర కథానాయికగా ఓ వెలుగు వెలిగారు. అందం, అభినయం, నృత్యంతో ప్రేక్షకులను ఆకట్టుకున్న రంభకు అప్పట్లో భారీ అభిమానగణం ఉండేది. వివాహం తర్వాత సినిమాలకు దూరమైన ఆమె.. 'దేశము దురు', 'యమదొంగ' వంటి చిత్రాల్లో ప్రత్యేక పాటల్లో కనిపించి అభిమానులను అలరించారు. అయితే దాదాపు 17 ఏళ్లుగా ఆమె వెండితెరకు దూరంగా ఉంటున్నారు. ప్రస్తుతం కుటుంబంతో కలిసి విదేశాల్లో నివసిస్తున్న రంభ.. సామాజిక మాధ్యమాల ద్వారా మాత్రం అప్పుడప్పుడు అభిమానులకు చేరువగా ఉంటున్నారు. తాజాగా రంభకు సంబంధించిన ఓ సర దా వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారిం ది. తన పిల్లలు, కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి సరదాగా గడుపుతున్న సమయంలో రంభ చేసిన నృత్యం నెటిజన్లను ఆకట్టుకుంటోంది. తలకు టవల్ చుట్టుకుని ఎంతో ఉత్సాహంగా బెల్లీ డ్యాన్స్ చేస్తూ రంభ కనిపించారు. ఆమె నృత్యాన్ని చూసి పిల్ల లు కూడా గంతులు వేస్తూ సందడి చేశారు. రంభలోని ఉత్సాహం, నృత్యంపై ఉన్న ఆసక్తి ఈ వీడియోలో మరోసారి స్పష్టంగా కనిపించడంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.




## సుమంత్ మహేంద్రగిరి వారాహి కి యూ/ఏ

**హైదరాబాద్, సెప్టెంబర్ 02**

నటుడు సుమంత్ కథానాయకుడిగా, సంతోష్ జాగర్లపూడి దర్శకత్వంలో తెరకెక్కిన తాజా చిత్రం 'మహేంద్రగిరి వారాహి' విడుదలకు సిద్ధమైంది. భక్తి, రహస్యాలతో కూడిన ఉత్కంఠభరిత కథాంశంతో రూపొందిన ఈ చిత్రం సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. సెన్సార్ బోర్డు ఈ సినిమాకు యూ/ఏ ధ్రువపత్రాన్ని జారీ చేసింది. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ చిత్రం సెప్టెంబర్ 11న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు రానుంది. సినిమాను వీక్షించిన సెన్సార్ సభ్యులు చిత్రబృందంపై ప్రశంసలు కురిపించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా సినిమా తొలి భాగం ఆసక్తికరంగా సాగుతుందని, ద్వితీయ భాగంలో వచ్చే మలుపులు, ఉత్కంఠభరిత సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉన్నాయని అభిప్రాయపడినట్లు చిత్రబృందం తెలిపింది.




## పవన్ పుట్టినరోజు.. 'ఓజీ 2' ప్రకటన ఎక్కడ?

**, సెప్టెంబర్ 02**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. పవన్ పుట్టినరోజు అంటేనే అభిమానులకు పండగ వాతావరణం. ఈసారి ఆయన పుట్టినరోజు సందర్భంగా వరుసగా ఆసక్తికరమైన ప్రకటనలు వస్తాయని అభిమానులు ఎంతో ఉత్సాహంగా ఎదురుచూశారు. ముఖ్యంగా పవన్ కల్యాణ్ నటిస్తున్న సినిమాల నుంచి కీలక ప్రకటనలు ఉంటాయని భావించారు. అందులోనూ 'ఓజీ 2'పై అభిమానుల్లో అంచనాలు మరింత పెరిగాయి. 'ఓజీ' సినిమాపై ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. దర్శకుడు సుజీత్ తనదైన శైలిలో పవన్ కల్యాణ్‌ను స్టైలిష్ యాక్షన్ పాత్రలో చూపించబోతున్నారనే ప్రచారం మొదటి నుంచే సినిమాపై భారీ ఆసక్తిని పెంచింది. మరోవైపు సంగీత దర్శకుడు తమన్ గతంలో ఇచ్చిన కొన్ని సంకేతాలు కూడా అభిమానుల అంచనాలను మరింత పెంచాయి. పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఏదో పెద్ద ప్రకటన ఉండబోతోందనే చర్చ సామాజిక మాధ్యమాల్లో జరిగింది.



## దిశా సాలియన్ కేసులో సీబీఐ దర్యాప్తు

**ముంబై, సెప్టెంబర్ 02**

బాలీవుడ్ నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్‌కు ప్రముఖ నిర్వాహకురాలిగా పనిచేసిన దిశా సాలియన్ మృతి కేసులో కేంద్ర దర్యాప్తు సంస్థతో దర్యాప్తు చేయించాలని బాంబే హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. 2020లో అనుమానాస్పద పరిస్థితుల్లో దిశా సాలియన్ మృతి చెందగా.. ఆమె మృతిపై తండ్రి సతీశ్ సాలియన్ అనుమానాలు వ్యక్తం చేస్తూ కోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో కేసును కేంద్ర దర్యాప్తు సంస్థకు అప్పగిస్తూ న్యాయస్థానం కీలక ఆదేశాలు ఇచ్చింది. సారంగ్ కోత్వాల్, రంజిత్ సింహా రాజా భోంస్లేతో కూడిన ధర్మాసనం ఈ కేసుపై విచారణ చేపట్టింది. కేసులో కేంద్ర దర్యాప్తు సంస్థ కొత్తగా ప్రథమ సమాచార నివేదిక నమోదు చేసి దర్యాప్తు చేపట్టాలని సూచించింది. దిశా సాలియన్ తండ్రి సతీశ్ సాలియన్ వాంగ్మూలాన్ని కూడా నమోదు చేయాలని పేర్కొంది. కేసుకు సంబంధించిన అన్ని పత్రాలు, దర్యాప్తు వివరాలను కేంద్ర దర్యాప్తు సంస్థకు అప్పగించాలని ముంబై పోలీసులను ఆదేశించింది. కేంద్ర దర్యాప్తు సంస్థ దర్యాప్తు పూర్తిచేసి నివేదిక సమర్పించిన అనంతరం.. ఆ నివేదిక ఆధారంగా సతీశ్ సాలియన్ తనకు ఉన్న అభ్యంతరాలను మళ్లీ న్యాయస్థానం దృష్టికి తీసుకురావచ్చని హైకోర్టు స్పష్టం చేసింది. దీంతో దిశా సాలియన్ మృతి కేసు మరోసారి ప్రాధాన్యం సంతరించుకుంది. దిశా సాలియన్ 2020 జూన్ 8న ముంబైలోని మలాడ్ ప్రాంతంలో ఓ భవనం 14వ అంతస్తు నుంచి కిందపడటంతో మృతి చెందారు.



## 200 కోట్లకు పైగా నయన్ ఆస్తులు!

దక్షిణాది చిత్ర పరిశ్రమలో లేడీ సూపర్‌స్టార్‌గా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నయనతార నటనతోనే కాకుండా వ్యాపార రంగంలోనూ తనదైన ముద్ర వేస్తున్నారు. అగ్ర కథానాయికగా వరుస విజయాలు అందుకుంటూ భారీ పారితోషికాన్ని అందుకుంటున్న ఆమె.. మరోవైపు వ్యాపారాలు, ప్రకటనలు, పెట్టుబడుల ద్వారా కూడా భారీగా ఆదాయాన్ని ఆర్జిస్తున్నారు. జాతీయ మీడియా కథనాలను ఉటంకిస్తూ వస్తున్న సమాచారం ప్రకారం నయనతార నికర ఆస్తుల విలువ రూ.200 కోట్లకు పైగానే ఉన్నట్లు తెలుస్తోంది. వేల రూపాయల నుంచి కోట్లకు.. నయనతార 2003లో 'మనస్సి నక్కరే' అనే మలయాళ చిత్రంతో కథానాయికగా సినీ ప్రయాణాన్ని ప్రారంభించారు. అంతకుముందు ఆమె ఓ ఫ్యాషన్ కార్యక్రమానికి సంబంధించిన చిత్రీకరణలో పాల్గొని, పత్రిక ముఖచిత్రం కోసం ఫొటోషూట్ చేశారు. ఆ సమయంలో ఆమెకు కేవలం రూ.2 వేల నుంచి రూ.3 వేల వరకు పారితోషికం లభించిందని గతంలో ఓ ఇంటర్వ్యూలో గుర్తుచేసుకున్నా రు. ఆ తర్వాత మలయాళం నుంచి తమిళ, తెలుగు చిత్ర పరిశ్రమల్లోకి అడుగుపెట్టిన నయనతార.. రజినీకాంత్‌తో 'చంద్రముఖి', సూర్యతో 'గజిని' వంటి చిత్రాలతో స్టార్ కథానాయికగా ఎదిగారు. 2007లో వచ్చిన 'బిల్లా' చిత్రంలో విభిన్నమైన, ఆధునిక రూపంలో కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

"This newspaper/periodical is published by KALIDINDI SUMALATHA from 1-7-750/1-3, F 103, SRUTHI SADAN APTS ST PIOUS SCHOOL ROAD, RAMNAGAR, HYDERABAD, TELANGANA - 500020. on behalf of **RS USAR PUBLICATIONS**, edited by RAGHURAMA RAJU KALIDINDI and printed by **KALIDINDI SUMALATHA** at **KING DIGITAL OFFSET PRINTERS**, 1-7-750/1-3, F 103, SRUTHI SADAN APTS ST PIOUS SCHOOL ROAD, RAMNAGAR, HYDERABAD, TELANGANA – 500020. **PRGI NO: TGTEL/26/A2948**, Email: rsusarp@myyahoo.com, 9849350555, 9515121467